ప్రజాశక్తి
ఆదివారం 30 జులై 2023 8 పేజీలు
ఎన్‌టిఆర్ కృష్ణా





నిండా మునిగిన కౌలు రైతు

- సాగు పెట్టుబడులు నీళ్లపాలు
- కొన్ని ప్రాంతాల్లో ముందస్తు కౌలు చెల్లింపులు
- మరోసారి సాగు పెట్టుబడికి అప్పుల కోసం తిప్పలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

తాజా విపత్తులోనూ కౌలు రైతులే ఎక్కువగా నష్టపోయారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలకు కౌలు రైతులు తీవ్రంగా దెబ్బతిన్నారు. బ్యాంకు రుణాలు అందకపోవడంతో ప్రైవేటు అప్పులు చేసి ఈ సీజన్లో వారు సాగు చేసిన వరి పంట ముంపునకు గురై పనికిరాకుండా పోయింది. అంతేగాక ఇప్పటికే కౌలు ఒప్పందాలు పూర్తవ్వడంతో మరోసారి అప్పులు చేసి పంటలు సాగు చేయాల్సిన దుస్థితి ఏర్పడింది.

ప్రైవేటు వ్యాపారుల చుట్టూ ప్రదక్షిణలు

ఖరీఫ్ సీజన్లో కృష్ణాజిల్లాలో ఏటా 4 లక్షల 8 వేల 372 ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగవుతాయి. అత్యధికంగా 3,87,115 ఎకరాల్లో వరిని పండిస్తారు. 80 శాతం విస్తీర్ణంలోని భూములను కౌలు రైతులు సాగు

మునిగిన తన పొలం వద్ద కౌలు రైతు మట్టా రామ్మోహనరావు



చేస్తున్నారు. ఈఏడాది మే, జూన్లలో కౌలు ఒప్పందాలు జరిగాయి. కొన్ని గ్రామాల్లో భూ యజమానులు ముందస్తు కౌలుగా కౌలు రైతుల నుంచి నగదు వసూలు చేశారు. మరికొన్ని గ్రామాల్లో పంట పండిన తర్వాత ఒక ఎకరాకు 75 కిలోల బస్తాలు 17 నుంచి 23 చెల్లించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నారు. రెండు లక్షల మంది కౌలు రైతులు ఇలా ఒప్పందాలు కుదుర్చుకుని పంటలను సాగు చేస్తున్నారు. వర్షాలకు ముందుగానే పలు ప్రాంతాల్లో పంటల సాగును ప్రారంభించారు. రెండు (మిగతా 6లో)

వరద తగ్గుముఖం

- పలు గ్రామాలకు రాకపోకలు పునరుద్ధరణ
- ఇంకా నీటిలోనే లక్షలాది ఎకరాలు

ప్రజాశక్తి- యంత్రాంగం : భారీ వర్షాలకు ఉప్పొంగిన వాగులు, వంకలు శనివారం తగ్గుముఖం పట్టాయి. అయినా లక్షలాది ఎకరాల్లో పంటలు ఇంకా నీటిలోనే ఉన్నాయి. శనివారం వర్షాలు కురవకపోవడం తో పలు గ్రామాలకు రాకపోకలు ప్రారంభమయ్యాయి. మునేరు వరద ఉధృతితో నందిగామ మండలం ఐతవరం వద్ద 65వ నెంబర్ జాతీయ రహదారిపై నిలిపిపోయిన వాహనాలు రాకపోకలు పూర్తిగా సాగుతున్నాయి. హైదరాబాద్ – విజయవాడ జాతీయ రహదారి పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. రెండు వైపులా వాహనాలను అధికారులు అనుమతించారు. ఈ రహదారిపై పడిన గుంటలకు మరమ్మతులు చేపట్టారు. జాతీయ రహదారిపై అర కిలోమీటరు వరకు మూడు అడుగుల మేర వరద రెండు రోజులపాటు పారిన విషయం తెలిసిందే. మునేరుకు పలుచోట్ల పడిన గండ్లను అధికారులు పరిశీలించారు.

జాతీయ రహదారిపై రాకపోకలు



బ్యారేజి ఇన్‌ఫ్లో 1.06 లక్షల క్యూసెక్కులు

ప్రజాశక్తి - విజయవాడ : ప్రకాశం బ్యారేజికి వరద ఉధృతి క్రమంగా తగ్గుతోంది. శనివారం సాయంత్రం 4 గంటలకు లక్షా 11 వేల 400 క్యూసెక్కుల వరద నీరు బ్యారేజికి రాగా, రాత్రి 7 గంటలకు లక్షా 6 వేల 370 క్యూసెక్కులకు పడిపోయింది. రాత్రి 10 గంటల మరింత తగ్గి 96,090 క్యూసెక్కులకు చేరింది. ఈ వరద నీటిని 10 గేట్లను మూడడుగులు, మరో 60 గేట్లను రెండడుగుల మేర ఎత్తి నీటిని దిగువకు పంపుతున్నారు. పస్తుతం బ్యారేజి వద్ద నీటి మట్టం 12 అడుగులు కొనసాగుతోంది.

రాయితీ టమోటా విక్రయాలు మూడు నాళ్ల ముచ్చటేనా?

వార్తలు లోపలి పేజీల్లో

బుస్..! బుస్...!! పెరుగుతున్న పాము కాట్లు

విఎంసి కౌన్సిల్‌లో సమగ్ర చర్చ అవసరం

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్



మీడియా సమావేశంలో దోనేపూడి కాశీనాథ్, బోయి సత్యబాబు

ప్రజాశక్తి - విజయవాడ : కుక్కలను నియంత్రించలేని దుస్థితిలో విజయవాడ నగర పాలక సంస్థ ఉందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ విమర్శించారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్లో శనివారం ఆయన విఎంసిలో సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబుతో కలిసి మీడియాతో మాట్లాడారు. ఈ సమావేశంలో కాశీనాథ్ మాట్లాడుతూ ఈనెల 31న జరిగే కౌన్సిల్ సమావేశంలో అన్ని అంశాలపై సమగ్రంగా చర్చ జరగాలని కోరారు. అభివృద్ధి, నిధులు, ప్రజాసమస్యల పరిష్కారం ఏమో కానీ కనీసంగా వీధి కుక్కలను కూడా నియంత్రించలేని దయనీయ స్థితిలో పాలకపక్షం ఉందన్నారు. వీధి కుక్కల నియంత్రణకు లక్షల్లో ఖర్చు చూపుతున్నా వీటి బారినపడి ప్రజలు తీవ్ర గాయాలపాలవుతున్నారని చెప్పారు. పెరుగుతున్న వీధి కుక్కలపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్నా అధికార వైసిపిపక్షానికిగానీ, అధికారులుగానీ చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. ప్రత్యేక కమిటీల గడువు ముగిసి నాలుగు నెలలైనా వాటిని వేసే తీరిక, ఓపిక, బాధ్యత కౌన్సిల్‌కు లేకపోవడం శోచనీయమని విమర్శించారు. మోడీ అమలు చేస్తున్న విద్యుత్ సంస్కరణలను వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అమలు చేస్తుండడంతో విజయవాడ ప్రజలపైనా వివిధ రూపాల్లో వందల కోట్ల రూపాయల భారం పడుతోందన్నారు. విద్యుత్ వినియోగం వల్ల ఒక్క విఎంసినే ఏడాదికి రూ.50 కోట్లకుపైగా విద్యుత్ బిల్లులను ప్రభుత్వానికి చెల్లించాల్సి వస్తోందన్నారు. ఈ (మిగతా 6లో)

నేడు 'ఏకరూప పౌర స్మృతి'పై సదస్సు

ప్రజాశక్తి - విజయవాడ : సంగమం, విజయవాడ సమాలోచన ఆధ్వర్యంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు 'ఏకరూప పౌర స్మృతి – భారత సమాఖ్య సంస్కృతితిపై దాడి" అన్న అంశంపై సదస్సు జరుగుతుందని సంగమం కన్వీనర్ డాక్టర్ ఎస్.ఆర్.పరిమి, విజయవాడ సమాలోచన కో ఆర్డినేటర్ జి.విజయ్ ప్రకాష్ ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడ రాఘవయ్యపార్కు సమీపంలోని ఎంబి విజ్ఞాన కేంద్రం మూడో అంతస్తులో జరిగే ఈ సదస్సులో మాజీ ఎంఎల్‌సి ఎం.వి.ఎస్.శర్మ ముఖ్యవక్తగా పాల్గొంటారని తెలిపారు. ఈ సదస్సులో ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.



పోర్టు పనులపై అధికారులతో చర్చిస్తున్న కలెక్టర్ పి.రాజాబాబు

వేగంగా బందరు పోర్టు పనులు : కలెక్టర్ రాజాబాబు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : మచిలీపట్నం పోర్టు అభివద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని, వివిధ పనులు పురోగతిలో ఉన్నాయని కృష్ణాజిల్లా కలెక్టర్ పి.రాజాబాబు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కేఎస్ జవహర్‌రెడ్డి తన క్యాంపు కార్యాలయం నుండి శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి రాష్ట్రంలో పోర్టు అభివద్ధి పనుల పురోగతిపై సమీక్షించారు. కృష్ణాజిల్లా కలెక్టర్ మచిలీపట్నంలోని తన బంగ్లా నుండి పోర్టు, రెవెన్యూ అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొని మచిలీపట్నం పోర్టు అభివద్ధి పనుల పురోగతిని సిఎస్‌కు వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైల్ రోడ్ కనెక్టివిటీకి సంబంధించి మూడు దశల్లో చేపట్టే రహదారి అభివద్ధి పనులకు మొదటి (మిగతా 6లో)

ముస్లింలకు రిజర్వేషన్లు అమలు చేయాలి : ఆవాజ్


సెంట్రల్ సిటీ ఆవాజ్ నూతన కమిటీ

ప్రజాశక్తి-సింగ్‌నగర్: సెంట్రల్ సిటీ ఆవాజ్ కమిటీ విస్తృత సమావేశం శనివారం సింగ్ నగర్ కృష్ణ హోటల్ సెంటర్ మాకినేని బసవపున్నయ్య భవన్లో జరిగింది. సమావేశానికి ఆవాజ్ నగర నాయకురాలు ఎస్.కె షకీలా అధ్యక్షత వహించగా ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు ఎస్.డి బాషా మాట్లాడుతూ ముస్లింలలో ఎక్కువమంది కూలీ పనులు, చేతి వృత్తులు చేసుకొని జీవించే వారిన తెలిపారు. ముస్లింలకు ప్రభుత్వం ఎటువంటి ఆర్థిక సహాయం చేయకపోవడంతో అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ముస్లింలపై చిన్నచూపు చూస్తూ అనేక రకాలుగా వేధిస్తుందన్నారు. ముస్లింల ఓట్లతో గెలిచిన వైసిపి ప్రభుత్వం ముస్లింల సమస్యల గురించి పట్టించుకోకపోవటం సిగ్గుచేటన్నారు. జనాభా ప్రాతిపదికన రాష్ట్ర బడ్జెట్లో మైనారిటీలకు నిధులు కేటాయించాలని, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ముస్లిం మైనారిటీలకు పది శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏర్పడింది. కన్వీనర్‌గా సాజిత్, కో కన్వీనర్‌గా జిలాని, కమిటీ సభ్యులుగా ఎస్.డి నాగూర్, ఎస్.కె రసూల్, పటాన్ రెహమాన్ ఖాన్, అమిర్ భాష, ఎస్.కె షకీలా, ఎస్.కె ఆశ, మహమ్మద్ పఠాన్, సైదల్లి, అక్బర్ వలి, ఎస్.కె నాగూర్, ఎం.డి బెగ్, ఎస్.డి అజ్గర్, ఎస్.కె రషీద్ కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు.

రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన : టిడిపి

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని ఎన్టీఆర్ జిల్లా టిడిపి అధ్యక్షులు నెట్టెం రఘురాం నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రఘురాం, తాతయ్య శనివారం మాట్లాడారు. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతున్నట్లుగా పేర్కొన్నారు. ప్రభుత్వం అన్ని రంగాల్లో



విఫలమైందని పేర్కొన్నారు. ఇచ్చిన హామీల అన్నిట్లో కోతలు పెడుతూ హామీలన్నీ నెరవేర్చుకున్నట్లుగా వైసిపి నాయకులు పేర్కొనటం సరైంది కాదన్నారు. వ్యవసాయ రంగానికి ముఖ్యంగా అనేక ప్రాజెక్టులు ఎత్తిపోతల పథకాల నిర్మాణానికి టిడిపి ఆనాడు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. ప్రస్తుత వైసిపి ప్రభుత్వం అభివద్ధిని విస్మరించిందని ఆరోపించారు. టిడిపి ప్రభుత్వ హయాంలోనే అన్నదాతలకు మేలు జరిగిందన్నారు. వేదాద్రి ఎత్తిపోతల పథకం, పోలంపల్లి, మునేరు డ్యామ్ ఎత్తిపోతల పథకాలు పర్యవేక్షణ కొరవడి పూర్తిస్థాయిలో సాగునీరు అందించడంలేదని ఆరోపించారు. ఆనాడు చంద్రబాబు నదుల అనుసంధానంతో రాష్ట్రం సస్యశ్యామలమవుతుందని భావించి ఆ దిశగా నదుల అనుసంధానానికి శ్రీకారం చుడితే నేడు ప్రస్తుత ప్రభుత్వం గతంలో ప్రారంభించిన పోలవరం డ్యామ్‌ను ఈనాటికీ పూర్తి చేయలేకపోయింన్నారు. ఈ కార్యక్రమంలో వాసం మునియ్య, గడ్డం హుస్సేన్ (ఏసుబాబు), కానూరి కిషోర్, తూమాటి వెంకన్న, కొండా కోటయ్య తదితరులు పాల్గొన్నారు.



పేదలకు అన్నదానం

ప్రజాశక్తి-వన్‌టౌన్: మొహరం సందర్భంగా పశ్చిమ నియోజకవర్గ జనసేన పార్టీ మైనార్టీ నాయకులు, నగర అధికార ప్రతినిధి, ఐజా గ్రూప్ చైర్మన్ షేక్ గయాజుద్దీన్ (ఐజా) ఆధ్వర్యంలో పేదలకు అన్నదానం జరిగింది. శనివారం రాత్రి రథం సెంటర్ వద్ద ఉన్న



దర్గా వద్ద గయాజుద్దీన్ ఆ ద. ్వ ం ్య ం లో వందలాదిమంది పేదలకు భోజన ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా గయాజుద్దీన్ మాట్లాడుతూ మొహరం త్యాగాలకు ప్రతీక అని అన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు ఎల్లవేళలా అనుసరణీయమని ఐజా అన్నారు. మొహరం హిందూ ముస్లిం ఐక్యతకు నిదర్శనమని, పీర్ల పండుగలో హిందువులు కూడా పాలుపంచుకోవడం ఈ ఐక్యతకు నిదర్శనమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి ఫిరోజ్, షేక్ మున్నాభాయ్, సయ్యద్ అలీ, ముస్సూ, బాషా, తేజ, మహాలక్ష్మి, రేగన పాల్గొన్నారు. మొహరం సందర్భంగా స్థానిక పంజా సెంటర్‌లో ఎండి.మహమూద్, వాజిద్‌ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన షర్బత్,రొట్టెలు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పశ్చిమ శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.ముందుగా దర్గాలో ప్రత్యేక ప్రార్ధనలో పాల్గొని ప్రజలకు రొట్టెలు షర్బత్ పంపిణీచేసారు. ఈ సందర్భంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు. మాట్లాడుతూ ప్రజాస్వామ్య సంక్షేమ రాజ్యాన్ని కాపాడుకోడానికి హజ్రత్ ఇమామ్ హుస్సేన్ చేసిన ప్రాణత్యాగం చారిత్రాత్మకమని కొనియాడారు. మొహర్రం సందర్భంగా నాటి వీరోచితగాథను స్మరించుకుందామన్నారు. త్యాగానికి ప్రతీక మొహర్రం అని అన్నారు. మొహర్రం సందర్భంగా ఈ సేవాకార్యక్రమం చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో 55వ డివిజన్ కార్పొరేటర్ శిరంసెట్టి పూర్ణ, కొనకళ్ల విద్యాధరరావు, సలీం, బాషి, ఇమామ్ ఖాన్, మొహమ్మద్, నాహిద్ బాజీ, కరిముల్లా, అతిక్ తదితరులు పాల్గొన్నారు.

62వ డివిజన్లో విష్ణు పర్యటన

ప్రజాశక్తి-సింగ్‌నగర్

62వ డివిజన్ 271వ సచివాలయ పరిధిలో రెండో రోజు గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వానికి, వైసిపి ప్రభుత్వానికి మధ్య గల వ్యత్యాసాన్ని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో వంద పేజీల మేనిఫెస్టో ఇచ్చిన చంద్రబాబు అందులో ఏ ఒక్కటి అమలు చేయలేదన్నారు. జగనన్న సురక్షలో ధ్రువీకరణ పత్రాలు అందుకున్న లబ్ధిదారులకు.. అర్హతను బట్టి ఆయా ప్రభుత్వ పథకాలకు నమోదు చేయించాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీఈ రామకృష్ణ, ఆర్ఐ (సివిల్ సప్లై) శరత్, సీడీఓ జగదీశ్వరి, నాయకులు అలంపూర్ విజయ్, వీరబాబు, రామిరెడ్డి, మస్తాన్, హైమావతి, బోరా బుజ్జి, గ్రేసీ, బ్రహ్మేంద్ర, వెంకట్, పి.శ్రీనివాస్, సాంబయ్య, సుభాన్, రెడ్డెమ్మ, వీరంకి నాగేశ్వరరావు, మహేష్, శివపార్వతి, వివిధ శాఖల అధికారులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





మెగా వైద్యశిబిరం

ప్రజాశక్తి-వన్‌టౌన్: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం 48వ డివిజన్‌లోని చిట్టినగర్ మోతీమసీదు షాదీఖానాలో మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు కేశినేని శివనాథ్, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరంలో పలువురు వైద్యులు పాల్గొని తమ వైద్యసేవలను అందచేసారు.ఈ మెడికల్ క్యాంప్‌లో క్యాన్సర్ స్క్రీనింగ్, ఉచిత నేత్ర పరీక్షలు, కళ్లజోళ్ల పంపిణీ, దంత పరీక్షలు, జనరల్ మెడిసన్, గుండె పరీక్షలు, ప్రసూతి పరీక్షలు నిపుణులైన డాక్టర్లు నిర్వహించారు. వైద్యశిబిరం నిర్వాహకులు కేశినేని శివనాథ్ మాట్లాడుతు పేదలకు వైద్యసేవలను అందచేయాలనే లక్ష్యంతో ఏర్పాటుచేసిన ఈ వైద్యశిబిరం విజయవంతం అయ్యిందన్నారు. వేలాదిమంది ప్రజలు ఈ వైద్యశిబిరం ద్వారా నిపుణులైన డాక్టర్ల సేవలను పొందారని, పలువురికి అవసరమైన మందులను ఉచితంగా అందించడం జరిగిందన్నారు. ప్రజలకు ఎల్లవేళలా తెలుగుదేశం అండగా వుంటుందని అన్నారు. కాగా 48వ డివిజన్‌లో ఏర్పాటుచేసిన ఈ వైద్య శిబిరం విజయవంతం కావడం పట్ల 48వ డివిజన్ తెలుగుదేశం అధ్యక్షులు పేరాబత్తుల రమణ సంతోషం వ్యక్తం చేసారు. రెండు వేల మందికి కేశినేని చిన్ని, బుద్దా వెంకన్న, నాగుల్‌మీరా ఆధ్వర్యంలో భోజనాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.



డాక్టర్ సినారెకు నివాళి

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు సుందరయ్య విజ్ఞాన కేంద్రం ఆ ధ్వర్యంలో ప్రముఖ కవి, రచయిత డాక్టర్ సి.నారాయణరెడ్డి జయంతిని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం ఘనంగా జరిగింది. ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులఅర్పించారు. సందర్భంగా విజ్ఞా న కేంద్రం కన్వీనర్ కన్వీనర్ కడిమి పాపారావు మాట్లాడుతూ గజల్స్ రాయడం ద్వారా సినారె తెలుగు సాహిత్యాన్ని కొత్త పుంతలు తొక్కించారన్నారు. ఈకార్యక్రమంలో జెవివి ప్రతినిధులు ఎల్.గంగాధర్, ఎం.రాంప్రదీప్, ప్రజా సంఘాల నాయకులు జి.వెంకటరత్నం, పి.రామకష్ణ, ఎ.రవి, ఎం.ప్రకాశరావు, జె.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పథకాల అమలులో ఎంఎల్ఎ విఫలం : టిడిపి

ప్రజాశక్తి-తిరువూరు

తిరువూరు ఎమ్మెల్యే రక్షణనిధి రైతులకు సంబంధించిన పథకాలను అమలు చేయడంలో విఫలమయ్యారని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ శావల దేవదత్తు అన్నారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఆయన శనివారం విలేకరులతో మాట్లాడుతూ తుఫాను కారణంగా తిరువూరు నియోజకవర్గంలో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడ్డారని కానీ ఎమ్మెల్యే మాత్రం పట్టించుకోకుండా చోద్యం చూశారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి గద్దె వెంకటేశ్వరరావు, నాయకులు షేక్ అబ్దుల్ హుస్సేన్, కందిమల్ల శేషగిరిరావు, మాదల హరి చరణ్ (కిట్టు), పర్వతం శ్రీనివాసరావు, మీనుగు శ్రీని వాసరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్ల కాలనీల వద్ద నిరసన

ప్రజాశక్తి-భవానీపురం: జగనన్న ఇళ్లస్థలాల్లో సెంటు పట్టాతో పాటు ఒక పడవ కూడా ఇవ్వాలని, వర్షం వరద వస్తే వెలగలేరులో జగనన్న కాలనీలు ఆరు నెలలు మాయమవుతాయని జనసేన విజయవాడ నగర అధ్యక్షులు పోతిన వెంకట మహేష్ ఎద్దేవా చేశారు. శనివారం సోషల్ మీడియా క్యాంపెయిన్‌లో భాగంగా వెలగలేరు వద్ద జగనన్న కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా పోతిన మహేష్ మాట్లాడుతూ వెలగలేరులో కేటాయించిన కాలనీలో నేటి వరకు ఒక్క ఇంటి నిర్మాణం కూడా పూర్తి కాలేదని విమర్శించారు. స్థానిక ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాస్‌కు పేదల ఇళ్ళ నిర్మాణంపై దష్టి లేదని, ఎంతసేపు ప్రభుత్వ భూముల కబ్జాపై, దేవాలయాల్ని దోచేసి అవినీతి సొమ్ము కూడపెట్టడం పైనే ఉందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పొట్నూరి శ్రీనివాసరావు, ఆకుల రవిశంకర్ కొరగంజి వెంకటరమణ, బొమ్మ రాంబాబు, తమ్మిన లీలా కరుణాకర్, మల్లెపు విజయలక్ష్మి, తిరపతి అనూష, రెడ్డిపల్లి గంగాధర్, నల్లబెల్లి కనకారావు, నెమళ్ళ సంజీవరావు, మొబీనా పాల్గొన్నారు. అనంతరం జగనన్న కాలనీలో గేలాలతో చేపలు పట్టి నిరసన తెలియజేశారు.


కంచికచర్లలో...

ప్రజాశక్తి-నందిగామ: నందిగామ మండల జనసేన పార్టీ అధ్యక్షులు, కౌన్సిలర్ తాటి శివకృష్ణ నందిగామ శివారు అనాసాగరం గ్రామంలో జగనన్న కాలనీని శనివారం సందర్శించి జనసైనికులు నిరసన వ్యక్తం చేశారు. అనాసాగరం గ్రామంలో కేటాయించిన జగనన్న ఇళ్లలో ఒక్కటి కూడా పూర్తి కాలేదని, గత రెండురోజుల క్రితం వచ్చిన వరదలకు పూర్తిగా కాలనీలు ముంపునకు గురయ్యాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో తాటి వెంకటకృష్ణ, కామిశెట్టి వెంకటేశ్వరరావు, పూజారి రాజేష్, కొమ్మవరపు స్వామి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఈలప్రోలులో ఉన్న జగనన్న కాలనీలను మైలవరం నియోజకవర్గ జనసేన నాయకులు సందర్శించారు. ఈ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ అక్కల రామమోహన్ రావు (గాంధీ), జిల్లా కమిటీ మెంబర్ చింతల లక్ష్మి, కొండపల్లి నాయకులు రాగాల నాని, సాయి, సుజాత, ప్రవీణ్, జి కొండూరు మండల అధ్యక్షులు వై నరసింహారావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కంచికచర్ల: జగనన్న కాలనీల ముసుగులో వైసీపీ ప్రభుత్వంలో అధికార పార్టీ నాయకులు అవినీతికి పాల్పడ్డారని పలువురు జనసేన నాయకులు ఆరోపించారు. మండలంలోని బత్తినపాడు, పరిటాల గ్రామాలలో జగనన్న కాలనీలను పరిశీలించి స్థితిగతులపై వీడియోలు, ఫోటోల రూపంలో డిజిటల్ క్యాంపెనింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు సతీష్, జిల్లా ప్రోగ్రాం కమిటీ మెంబర్ తోట ఓంకార్, పురమా ప్రసాద్, గోరుముచ్చు రాజు, సాయి హేమంత్, మాణిక్యాల బ్రహ్మం, కాళేశ్వరరావు పాల్గొన్నారు.


వెలగలేరులో చేపలు పట్టి నిరసన తెలుపుతున్న పోతిన


ఈలప్రోలులో....

పాముకాటు బాధితులకు సిపిఎం నేతల పరామర్శ



బాధితులను పరామర్శిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-ఘంటసాల : చల్లపల్లి సిహెసి పరిధిలో గత మూడు రోజులుగా అత్యధికంగా పాముకాటు కేసులు నమోదు కాగా బాధితులను సిపిఎం నాయకులు శనివారం హాస్పిటల్లో పరామర్శించి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. అధికంగా నమోదవుతున్న పాముకాటు కేసుల గురించి పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ మహేష్ ని సంప్రదించగా గత మూడు రోజుల నుంచి 40 కి పైగా పాముకాటు కేసులు నమోదయ్యాయని, సకాలంలో హాస్పటల్ కి రావడం వల్ల ఏ విధమైన ప్రమాదం లేదన్నారు. అత్యవసరం అయినప్పుడు సరిపడ ఏఎస్వి డోసులు అందుబాటులో ఉన్నాయన్నారు. సాధారణంగా అన్ని పాము కాట్ల విషయంలోనూ ఏఎస్వి డోసు ఉపయోగించాల్సిన అవసరం లేదని, కరిచిన పాము విషపూరితమైనదా కాదా అని నిర్ధారణ అయిన తర్వాత మాత్రమే ఏఎస్వి డోసు ఉపయోగించడం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా చల్లపల్లి సిపిఎం పార్టీ మండల కార్యదర్శి యద్దనపూడి మధు మాట్లాడుతూ చల్లపల్లి, ఘంటసాల మండలాల పరిధిలోని ప్రజలు పాము కాట్ల పట్ల జాగ్రత్తలు వహిస్తూ ఎవరైనా పాముకాటుకు గురైతే నాటు మందులను ఆశ్రయించి ప్రాణాల మీదకు తెచ్చుకోకుండా వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చి ప్రాణాలను నిలబెట్టుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు వాకా రామచంద్రరావు, మహమ్మద్ కరిముల్లా, బళ్ళ వెంకటేశ్వరరావు, కలపాల దావీదు, రావి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

అలాగే చల్లపల్లి ప్రభుత్వ ఆసుపత్రి పాముకాటు బాధితులతో కిటకిటలాడుతోంది. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కావడంతో పాముకాట్లు ఎక్కువగా జరుగుతున్నాయి. వాక్సిన్ అందుబాటులో ఉండి, వైద్యం కూడా బాగా చేస్తున్నారని రోగులు సంతప్తి వ్యక్తం చేస్తున్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

అసమర్థ పాలనతో రాష్ట్రం సర్వనాశనం : టిడిపి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : రివర్స్ టెండరింగ్ తో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్నే రివర్స్ చేశాడని టిడిపి తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి, కృష్ణా జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్, గొర్రెపాటి గోపీచంద్ విమర్శించారు. శనివారం స్థానిక నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశం లో గోపీచంద్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధ నిర్ణయాలు, రివర్స్ పోకడల కారణంగా జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు ను నేటి వైసీపీ పాలకులు సర్వనాశనం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు హయాంలో పోలవరం పనులు 73 శాతం పూర్తి చేసినట్టు పార్లమెంటు సాక్షిగా పార్లమెంటులో కేంద్ర జల వనరుల శాఖ మంత్రి ప్రకటించడం ప్రజలందరికీ తెలిసిన విషయమేనన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో పరిపాలన చేతకాని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, వైసీపీ అసమర్ధ మంత్రుల వల్ల ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టుకు ఏ గతి పట్టిందో ఇవాళ ప్రజలు చూస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో అప్పట్లోచంద్రబాబు ప్రవేశపెట్టిన ప్రాజెక్టులన్నిటికీ రివర్స్ టెండర్లంటూ రాష్ట్రాన్ని రివర్స్ చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లంకె నారాయణ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ కష్ణా జిల్లా ప్రచార కార్యదర్శి, పి.వి ఫణి కుమార్, పార్టీ నగర ప్రధాన కార్యదర్శి, పిప్పళ్ళ వెంకట కాంతారావు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ పోటీలు ప్రారంభం

ప్రజాశక్తి-గన్నవరం : కృష్ణా జిల్లా ఫుట్‌బాల్ సంఘం ఆధ్వర్యంలో గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో శనివారం జిల్లా స్థాయి అండర్ 13 బాలుర ఛాంపియన్ పోటీలు ప్రారంభమయ్యాయి. మొత్తం 5 జట్లు పోటీలకు హాజరవ్వగా సెయింట్ జాన్స్ స్కూల్ జట్టు సెయింట్ థెరిస్సా స్కూల్ జట్టుపై 2 - 0 తేడా తో గెలిచింది. సెయింట్ ఫ్రాన్సిస్ మచిలీపట్నం స్కూల్ జట్టు శాంతి ఫ్లై ఫిట్ జట్టుపై 3 -0 తేడా తో గెలిచింది. సెయింట్ జాన్స్ స్కూల్ గన్నవరం స్కూల్ జట్టు నలంద స్కూల్ గంగూర్ జట్టు పై 4 -0 తేడా తో గెలిచింది. శాంతి ఫ్లై ఫిట్ జట్టు సెయింట్ థెరిస్సా స్కూల్ జట్టు పై 5 - 0 తేడా తో గెలిచింది. సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ జట్టు నలంద స్కూల్ గంగుర్ జట్టు పై 5 -0 తే డా తో గెలిచింది. సెయింట్ ఫ్రాన్సిస్ స్కూల్ జట్టు సెయింట్ థెరిస్సా స్కూల్ జట్టు పై 6 - 0 తేడా తో గెలిచాయి.



హాజరైన క్రీడాకారులు

ఆదివారం నాడు కూడా పోటీలు కొనసాగుతాయని జిల్లా సంఘం అధ్యక్షులు జి. అనిల్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఆర్. సురేష్ ఎన్ టి ఆర్ జిల్లా అధ్యక్షులు వై. శేషు, కె. మణి బాబు, మస్తాన్ ఫుట్ బాల్ శిక్షకులు డి. జనంజన రాజు వ్యాయమ విద్య ఉపాధ్యాయులు ధనియాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్‌లో శాంతిభద్రత్రలు కోరుతూ ర్యాలీ



శాంతి ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-గుడివాడ : మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లను అరికట్టి శాంతిభద్రతలు నెలకొనెల కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరుతూ దళిత సంఘులు, వామపక్షా నాయకలు, వివిధ పార్టీల నాయకులు, పాస్టర్లు, ముస్లీం నాయకలు, శాంతి ర్యాలీని నిర్వహించారు. శనివారం దళిత నాయకలు పొంగులేటి జయరాజు, కంచర్ల సుధాకార్‌ల ఆధ్వర్యంలో స్థానిక కొతిబోమ్మ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి శాంతి ర్యాలీ బసుస్టాండు, నెహ్రుచౌక్‌ల మీదుగా ఆర్‌డివో కార్యాలయం వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మణిపూర్‌లో క్రిస్టియన్ మైనారిటీ వర్గాలకు చెందిన కుకీ తెగల వారిపై ప్రత్యర్థులు చేస్తున్న మారణ కాండపై కేంద్ర, మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. మహిళలను నగ్నంగా ఊరేగించడం, పాశవికంగా అఘాయిత్యాలకు పాల్పడటం యావత్ భారతదేశం సిగ్గుతో తలదించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఆటవిక చర్యలకు దిగుతున్న వారిని తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వామపక్షా నాయకలు గూడపాటి ప్రకాష్‌బాబు, ఆర్‌సిపి రెడ్డి, టిడిపి నాయకులు వాసే మురళీ, గుత్తా చంటి, బియస్‌పి నాయకలు దారం కరుణకర్, దళిత నాయకలు, తదితరులు పాల్గొన్నారు.

పులిగడ్డ వద్ద వరద ఉధృతి పరిశీలన

ప్రజాశక్తి-అవనిగడ్డ : కృష్ణా నదికి వరద ఉధతి పెరగడంతో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు శనివారం పులిగడ్డ ఆక్విడెక్ట్ వద్ద వరద ఉధతిని పరిశీలించారు. శనివారం 11 అడుగుల మేర వరద ప్రవహిస్తున్నట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. అయితే కెనాల్ గోడకు పగుళ్లు వచ్చి ఆ నీరు తిరిగి కష్ణా నదికి వెళ్లడంతో వెంటనే మరమ్మతులు పూర్తి చేయాలని ఇరిగేషన్ సిబ్బందిని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, వైసీపీ నాయకులు గాజుల జయ గోపాల్, ఎస్సై జి రమేష్ తదితరులు పాల్గొన్నారు.





కొండలమ్మను దర్శించుకున్న జడ్జి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న కొండలమ్మ అమ్మవారిని శనివారం గుడివాడ అడిషనల్ జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కె నాగలక్ష్మి అమ్మవారిని దర్శనం చేసుకున్నారు. జడ్జికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి శేష వస్త్రములు, అమ్మ వారి చిత్రపటం, ప్రసాదములను అందించినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కానూరి సురేష్ బాబు తెలిపారు.

బిట్స్ పిలానీలో జగదీష్‌కు సీటు



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ఎంటెక్ కెమికల్ ఇంజినీరింగ్, గోవాలోని బిట్స్ పిలాని యూనివర్సిటీలో డాక్టరేట్ పిహెచ్‌డి చేసేందుకు మాజీ కౌన్సిలర్ బండారు నాని తనయుడు బండారు జగదీష్ మణి చక్రవర్తి సీట్ దక్కించుకున్నారు. పలువురు నగర ప్రముఖులు మాట్లాడుతూ విద్యతో పాటు వివిధ జీవ ప్రక్రియల పరిశోధన అభివద్ధి వైపు అడుగులు వేయాలని కోరారు. సమయం వథా చేయకుండా తమ లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధించేందుకు అహర్నిశలు కష్టపడి చదువుకున్నాడని అధ్యాపకులు, స్నేహితులు మణి చక్రవర్తిని అభినందించారు.



ఎంపి కేశినేనికి సమస్యను వివరిస్తున్న సాధన కమిటీ నాయకులు

రెండో ఫ్లైఓవర్ నిర్మాణానికి కృషి చేయాలి

- ఎంపి కేశినేనికి ఫ్లైవోవర్ సాధన కమిటీ వినతి

ప్రజాశక్తి-విజయవాడ : పెరుగుతున్న వాహనాల రద్దీ, ప్రమాదాలు, ట్రాఫిక్ కష్టాల నేపథ్యంలో సింగ్‌నగర్ రెండవ ఫ్లైఓవర్ నిర్మాణంతో పాటు వాంబేకాలనీ వద్ద 10 మీటర్ల రైల్వే అండర్ పాస్ (ఆర్‌యుబి) ఏర్పాటుకు కేంద్ర రైల్వేశాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా మాట్లాడాలని విజయవాడ ఎంపి కేశినేని శ్రీనివాస్ (నాని)ను ఫ్లైఓవర్ సాధన కమిటీ నాయకులు కోరారు. ఈ మేరకు నాయకులు ఆదివారం ఎంపిని కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ...సింగ్‌నగర్ ఫ్లైఓవర్‌పై నిత్యం రద్దీ పెరిగిపోతూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రస్తుతం ఉన్న ఫ్లైఓవర్ పక్కనే మరొక ఫ్లైఓవర్‌ను నిర్మించాల్సి ఉందన్నారు. దీంతో పాటు వాంబేకాలనీ ఆర్‌యుబిని 10 మీటర్లు వరకు పొడిగించి నిర్మించడానికి రైల్వే అధికారులతో మాట్లాడాలని కోరారు. .ఈ కార్యక్రమంలో సింగ్ నగర్ 2వ ఫ్లై ఓవర్ సాధన కమిటీ సభ్యులు ఎంవి ఆంజనేయులు, వి సాంబిరెడ్డి, అవనిగడ్డ పున్నారావు, ఎంఎన్ పాత్రుడు, పి సాంబిరెడ్డి, వేదాంతం శ్రీనివాస్, కాశీ విశ్వేశ్వరరావు తదితరులు ఉన్నారు. నేతలు ఇచ్చిన వినతిపత్రంపై ఎంపి కేశినేని నాని సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులతో మాట్లాడి ఫ్లైఓవర్ నిర్మాణంతోపాటు వాంబేకాలనీ వద్ద ఆర్‌యుబి నిర్మాణానికి తన వంతు సహకారం అందిస్తాననిహామీనిచ్చారు.

కొనసాగుతున్న అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలో శ్రీరాం రాజగోపాల్ అధ్వర్యంలో నిర్విరామంగా 390 రోజులుగా అన్నాక్యాంటీన్ కొనసాగుతోంది. శనివారం అన్న క్యాంటీన్లో 672 మంది కడుపునిండా భోజనం చేశారు.టిడిపి జాతీయ కోశాధికారి, నియోజవర్గ టిడిపి ఇంచార్జ్ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నా క్యాంటీన్లో అన్న ప్రసాదం ఏర్పాటు చేశారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని మైనేని రాధాకష్ణ, వేదులాపురి సైదా ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కొర్రకూటి సైదులు, ఈమని చిట్టి, దేవులపల్లి రామస్వామి, షేక్ షరీఫ్, షేక్ అక్బర్, కుంభ కోటి తదితరులు పాల్గొన్నారు.

పీర్లచావడి వద్ద అన్నదానం

ప్రజాశక్తి- నందిగామ : మొహరం పండుగను పురస్కరించుకొని నందిగామ మూడో వార్డులో గల పీర్లచాడి వద్ద చావడి కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ముస్లిం మత గురువులు సయ్యద్ సర్దార్ ప్రత్యేక ప్రార్ధనలు జరిపారు. ప్రార్థనల అనంతరం పీర్లచావిడి కమిటీ సభ్యులు భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అన్నదాన కార్యక్రమంలో కమిటీ సభ్యులు షేక్ ఖాజా, షేక్ నాగుల్ మీరా (నాగి), షేక్ కరీముల్లా, షేక్ మదార్సా (నన్న బుజ్జి)షేక్ సమీర్, షేక్ గని తదితరులు యువకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఇబ్రహీంపట్నం : మొహర్రం షాహదత్ రోజు కొండపల్లి హజ్రత్ సయ్యద్ షాబుఖారి బాబా నిత్య అన్నదానం నిర్వహించారు. మొహరం చివరి రోజు షహదత్ సందర్భంగా పీర్లు షాబుఖారి దర్గా వద్ద ఉన్న కర్బలా మైదానికి చేరడంతో మొహరం ముగుస్తుంది.ఈ సందర్భంగా వచ్చే భక్తుల కొరకు హజ్రత్ సయ్యద్ షాబుఖారి నిత్య అన్నదాన లంగర్ ఖానా నిర్వాహకులు అల్తాఫ్ బాబా శనివారం రాత్రి అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

ఓట్ల పరిశీలన

ప్రజాశక్తి - గంపలగూడెం: శనివారం మండల కేంద్రమైన గంపలగూడెం లో ఓటర్ వెరిఫికేషన్ జరిగింది. స్థానికంగా ఉన్న 44వ బూతు నందు విఆర్ఓ వెంకటేశ్వర్ రెడ్డి ఓటర్ల తప్పిదాలను పరిశీలించి, అవసరమైన ఫారాల్లో నమోదు చేశారు. వైసిపి, టిడిపి పేట అప్పారావు, లోబిశెట్టి రామకష్ణ పాల్గొన్నారు.

వరద తగ్గుముఖం

• యథావిధిగా రాకపోకలు • పలుచోట్ల కాల్వలకు గండ్లు



పంట పొలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

ప్రజాశక్తి-నందిగామ: మండలంలోని ఐతవరం వద్ద 65వ నంబరు జాతీయ రహదారిపై వరద ముంపు తగ్గింది. రహదారిపై గుంటలు పడి బురద మేట వేసింది. శనివారం కీసర స్వర్ణ టోల్ వే యాజమాన్యం మరమ్మతులు చేపట్టింది. వాటరు ట్యాంకర్ల ద్వారా జాతీయ రహదారిని శుభ్రం చేశారు. వరద తగ్గడంతో 65వ నెంబర్ జాతీయ రహదారిపై వాహనాలు రాకపోకలు సాగుతున్నాయి. హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారి పూర్తిగా అందుబాటులోకి వచ్చింది. రెండు వైపులా వాహనాలను అధికారులు అనుమతించారు.

రైతులను ఆదుకుంటాం : ఎమ్మెల్యే

మున్నేరు వరద ముంపునకు గురైన పంట పొలాల రైతులను ప్రభుత్వం ఆదుకుంటుందని నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్‌మోహన్‌రావు పేర్కొన్నారు. నందిగామ మండలంలోని అంబారుపేట గ్రామంలో వరద ముంపునకు గురైన పంట పొలాలను శనివారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబారుపేట శివారు పంట పొలాల్లో సుమారు వంద ఎకరాల్లో వరద నీరు చేరడంతో పాటు.పెద్ద ఎత్తున పొలాల్లో ఇసుక మేట వేయడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, గరికపాటి నానయ్య, సొసైటీ అధ్యక్షులు పాములపాటి రమేష్, గుడివాడ సాంబశివరావు, చిరుమామిళ్ల చిన్ని, యార్లగడ్డ సత్యనారాయణ ప్రసాద్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

కట్టలేరు వద్ద వరద తగ్గుముఖం

ప్రజాశక్తి-గంపలగూడెం: గత వారం రోజులుగా పడిన విస్తార వర్షాల కారణంగా కట్టలేరు ఉధృతంగా ప్రవహించి, రాకపోకలకు అంతరాయం కలిగింది. దాదాపు 25 గ్రామాల ప్రజలకు సమస్యగా మారింది. శనివారం నాటికి కట్టలేరు వంతెన ప్రాంతంలో వస్తున్న వరద తీవ్రత కొంతమేరకు తగ్గిందని అధికారులు తెలిపారు. అయినప్పటికీ డైవర్షన్ రహదారి మళ్లీ పూర్తిగా దెబ్బతిందని, రహదారిని పునరుద్ధరించేంత వరకు ప్రయాణానికి ఆటంకమని తెలిపారు.

ఇసుక తవ్వకాల వల్లే వరద : శ్రీరాం

ప్రజాశక్తి-పెనుగంచిప్రోలు: మండలంలోని మున్నేరులో గత నాలుగేళ్లుగా ప్రభుత్వం నిబంధనలను అతిక్రమించి అక్రమంగా ఇసుక తవ్వకాలు చేయడం వల్లే మున్నేరు వరద పంట పొలాలను ముంచిందని మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. మండల పరిధిలోని అనిగండలపాడు, గుమ్మడి దురు గ్రామాల్లో దెబ్బతిన్న పంట పొలాలను, మున్నేరు ప్రధాన కాలువకు పడిన గండ్లను శనివారం రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనిగండ్లపాడు వద్ద 500, గుమ్మడిదూరు వద్ద 1000 ఎకరాల్లో వరి పంట నీట మునిగిందని, ఆ పొలాలపై ఇసుక మేటలు వేసిందని తెలిపారు. ఇసుక తవ్వకాలకు పలుచోట్ల గండ్లు పడ్డాయని, రైతుల కోసం నిర్మించిన రహదారులు పూర్తిగా కొట్టుకుపోయాయని అన్నారు. వరి నారుమడులు పూర్తిగా నీటమునిగి రైతులకు తీవ్రమైన నష్టం వాటిల్లిందని తెలిపారు. ప్రభుత్వ యంత్రాంగం వెంటనే స్పందించి పంట నష్టాన్ని నమోదు చేసి పరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేగినేటి గోపాలకృష్ణమూర్తి, కర్ల నాగేశ్వరరావు, జిల్లేపల్లి సుధీర్‌బాబు, లగడపాటి ప్రవీణ్, అత్తులూరి అచ్యుత్‌రావు, పొందూరి వెంకటేశ్వరరావు, పొన్నం బాలాజీ, పొందూరి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. మున్నేరు ఇరిగేషన్ ఏఇ సౌజన్య లక్ష్మి, మండల వైసీపీ అధ్యక్షుడు నాగేశ్వరరావు, పలువురు నేతలు, రైతులు ప్రధాన కాలువకు పడిన గండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రధాన కాలువకు పది చోట్ల గండ్లు పడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ అధ్యక్షులు వెంకట నారాయణ, రఘురామయ్య, సొసైటీ అధ్యక్షులు కోటేశ్వరరావు, శ్రీనివాస్, దానయ్య, రామారావు, లష్కర్ సైదా పాల్గొన్నారు.

పంటలను పరిశీలిస్తున్న శ్రీరాం రాజగోపాల్



పెనుగంచిప్రోలులో పర్యటిస్తున్న అధికారులు



చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం

ప్రజాశక్తి-మైలవరం: సీఎం జగన్మోహన్‌రెడ్డి, మంత్రి జోగి రమేష్‌లపై మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం స్థానిక బోసుమమ్మ సెంటర్లో వైసీపీ నాయకులు చంద్రబాబు దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో జి కొండూరు మండల జడ్పిటిసి మంద చక్రధర్‌రావు, నాయకులు పిల్లి రామారావు, కోమటి కోటేశ్వరరావు, చంద్రం, సూరపనేని నాగేంద్ర, పామర్తి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నిరసనను అడ్డుకున్న పోలీసులు

మంత్రి జోగి రమేష్ దిష్టిబొమ్మను టిడిపి నాయకులు దహనం చేయడానికి ప్రయత్నించడంతో పోలీసులకు టిడిపి నాయకులకు



తోపులాట జరిగింది. దీంతో మైలవరంలో ఉద్రిక్తత చోటుచేసుకుంది. శనివారం జి.కొండూరు ఇబ్రహీంపట్నం మండలాలకు చెందిన వైసిపి నాయకులు చంద్రబాబు దిష్టిబొమ్మను బోసు బొమ్మ సెంటర్లో దహనం చేశారు. దీనికి నిరసనగా లంక నితీష్ ఆధ్వర్యంలో జోగి రమేష్ దిష్టిబొమ్మను దహనం చేసేందుకు ప్రయత్నించిన టిడిపి నేతలను సిఐ మోహన్‌రెడ్డి, ఎస్ఐ హరిప్రసాద్ అడ్డుకున్నారు. టిడిపి నాయకులను బలవంతంగా మైలవరం పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

మాజీ మంత్రి వసంత జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-నందిగామ: మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు 77వ జన్మదిన వేడుకలు శనివారం నందిగామ మండలం ఐతవరం గ్రామంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఐతవరం గ్రామంలో రూ.26 లక్షల వ్యయంతో నిర్మించిన సొసైటీ అదనపు గదులను కెడిసిసి బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి, నందిగామ ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు, మాజీ మంత్రి వసంత నాగేశ్వరరావు



ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎంపీపీ అరికల సుందరమ్మ, ఇబ్రహీంపట్నం ఎంపీపీ ఐతవరం సొసైటీ చైర్పర్సన్ మద్దుకూరి వెంకటరావమ్మ, నందిగామ ప్రభుత్వాసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుడివాడ సాంబశివరావు, నందిగామ ఏఎంసీ చైర్మన్ మస్తాన్, నందిగామ సొసైటీ అధ్యక్షులు పాములపాటి రమేష్, నందిగామ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అన్నం పిచ్చయ్య, వైసిపి సీనియర్ నాయకులు ముక్కాపాటి నరసింహారావు పాల్గొన్నారు.

డాక్టర్ నరసింహారావుకు సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట: పట్టణంలోని మున్సిపల్ ఇండోర్ స్టేడియం మేనేజ్మెంట్ మెంబర్స్ గునుగుంట్ల వెంకటేశ్వరరావు, ఎం సీతారామయ్య, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం పట్టణ



ప్రముఖులు, నేత్ర వైద్యులు సామినేని వెంకట నరసింహారావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట నరసింహారావుకు ఘనంగా సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎలమంచిలి రాజేంద్రప్రసాద్, డాక్టర్ డి నాగేశ్వరరావు, శ్రీరామ్ జయరాముడు, కొలపల్లి ప్రభాకర్‌రావు, ఎస్‌కె దుర్గాప్రసాద్, ప్రభాకర్‌రెడ్డి, జె నరసింహారావు, సిహెచ్.హరికృష్ణ, పి.శ్రీనివాసరావు, నందకిషోర్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రేపు మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-నందిగామ: మధ్యాహ్నం భోజనం పథకం కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 31వ తేదీన విజయవాడ ధర్నా చౌక్‌లో జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కె.గోపాల్ కోరారు.



పథకంలో పని చేస్తున్న కార్మికులను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం ఇవ్వాలని, ప్రతినెలా ఐదో తేదీలోపు వేతనాలు, బిల్లులు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిఐటియు చందర్లపాడు మండల కార్యదర్శి వేల్పుల ఏసోబు, మధ్యాహ్నం భోజనం వర్కర్స్ యూనియన్ మండల కార్యదర్శి ఆదూరు సుశీల, తాటి తులసమ్మ, కోయ నాగేంద్రం, దుర్గ, మల్లేశ్వరి, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలి

ప్రజాశక్తి-మైలవరం: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలని పలువురు పేర్కొన్నారు. మైలవరం ఉప సర్పంచ్ చామల సీతారామిరెడ్డి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం విజయవాడ రోడ్‌లో 110 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ రఫీ, వైసిపి మండల కన్వీనర్ గర్నెపూడి వెంకటరావు, వైస్ ఎంపీపీ షేక్ అబ్దుల్ రహీం, పట్టణ అధ్యక్షులు పాల నారాయణరెడ్డి, కో ఆప్షన్ మెంబర్ సుభాని, సిహెచ్ సతీష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మణిపూర్ ఘటనపై నల్లరిబ్బన్లతో నిరసన

ప్రజాశక్తి-సింగ్‌నగర్: మణిపూర్‌లో ఘటనలను వ్యతిరేకిస్తూ 62వ డివిజన్ పుచ్చలపల్లి సుందరయ్య స్కూల్ సెంటర్‌లో కెవిపిఎస్, డివైఎఫ్ఐ, దళిత సంఘాల నాయకులు కళ్లకు నల్లరిబ్బన్లు కట్టుకుని శనివారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ రాష్ట్ర కార్యదర్శి ఆండ్ర మాల్యాద్రి మాట్లాడుతూ మణిపూర్ ఘటనలో నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. దీనికి బాధ్యత వహిస్తూ మంత్రుల రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కొండ ప్రాంతంలో నివాసం ఉంటున్న గిరిజన ప్రజల భూములకు, ప్రజల ప్రాణాలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు, ఎంఆర్‌పిఎస్ మంద ఏసు, అంబేద్కర్ యువజన సంఘం చీకటి సుబ్బయ్య, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ నిజాముద్దీన్, చర్మ వృత్తిదారుల సంఘం కన్వీనర్ కె.నాగరాజు, కెవిపిఎస్ సిటీ అధ్యక్షులు చింతల శ్రీనివాస్, రాష్ట్ర కమిటీ సభ్యులు అరుణ, జి.రజిని, కె సతీష్, ఎం శివ, జై నాగరాజు, సిహెచ్ విజయ్, పి సాంబిరెడ్డి, పి వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన లేకనే పక్షవాతం సమస్యలు

ప్రముఖ న్యూరాలజిస్టు డాక్టర్ జాఫర్ సయ్యద్



మాట్లాడుతున్న డాక్టర్ జాఫర్ సయ్యద్

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: పక్షవాతం గురించి అవగాహన లేకపోవడంతో ఎందరిలోనో మళ్లీమళ్లీ లక్షణాలు వస్తున్నాయని ప్రముఖ న్యూరాలజిస్ట్ డాక్టర్ జాఫర్ సయ్యద్ పేర్కొన్నారు. బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో డాక్టర్ సమరం అధ్యక్షతన శనివారం జరిగిన ఆరోగ్య సదస్సులో ఆయన "మొండి పక్షవాతం-కారణాలు, ఆధునిక చికిత్స" అంశంపై ప్రసంగించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధునిక వైద్యం పక్షవాతం రావడానికి కారణాలు స్పష్టంగా వివరించిందన్నారు. అదే విధంగా పక్షవాతం విషయంలో చక్కని చికిత్స ఉందన్నారు. ఒకసారి పక్షవాతం వచ్చినట్లయితే డాక్టరు చెప్పిన విధంగా మందులు జీవితకాలమంతా వాడాలన్నారు. పక్షవాతం రావడానికి ప్రధానంగా మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, రక్తనాళాల్లో గడ్డలు ఏర్పడటం కారణాలు అన్నారు. వీటి విషయంలో సరైన మందులు ఎల్లప్పుడూ వాడాలన్నారు. డాక్టరు చెప్పినట్లుగానే తరచు పరీక్షలు చేయించుకోవాలన్నారు. డాక్టరు మందులు రాసినప్పటికీ కొందరు తమంతట తామే మందులు తగ్గించేయడమో, మానేయడమో చేయడంతో తిరిగి పక్షవాతం వస్తుందన్నారు. పక్షవాతం చికిత్స విషయంలో అవగాహనా రాహిత్యం వల్లే అనర్థాలు కలుగుతున్నాయన్నారు. ఆహారం విషయంలో జాగ్రత్తలు, వ్యాయామం, మంచి అలవాట్లు, స్థూలకాయం లేకుండా చూసుకోవడం, మానసిక ప్రశాంతత, దీర్ఘకాల వ్యాధుల విషయంలో సరైన శ్రద్ధ ఉన్నట్లయితే పక్షవాతానికి గురికాకుండా ఉండటమో లేదా ఒకసారి పక్షవాతం వచ్చినప్పటికీ మళ్లీ రాకుండా ఉండటమో జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరికీ పక్షవాతం గురించి పూర్తి అవగాహన అవసరం అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మారు పాల్గొన్నారు.

టిడిపితోనే అభివృద్ధి సాధ్యం : దేవదత్

ప్రజాశక్తి-ఎ.కొండూరు: టిడిపి పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుందని టిడిపి తిరువూరు నియోజకవర్గ ఇన్చార్జ్ శావల దేవదత్ అన్నారు. శనివారం మండలంలోని చీమలపాడు గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి మినీ మేనిఫెస్టో కరపత్రాలను పంచుతూ ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ శంకర్, మాజీ సర్పంచ్ మోర్ల తిరుపతిరావు, కొండపాటి సుబ్బారావ, సూరిశెట్టి సుబ్బారావు, బలుమూరి నాగపద్మ పాల్గొన్నారు.

ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శిగా మొగిలేశ్వరరావు

ప్రజాశక్తి-నందిగామ: ఐటిడిపి రాష్ట్ర కార్యదర్శిగా కొత్త మొగిలేశ్వరరావును నియమిస్తూ టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెం నాయుడు ఉత్తర్వులు జారీ చేశారు. వైసీపీ ప్రభుత్వ అవినీతి అరాచక విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లి మళ్లీ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన ఆవశ్యకతను ప్రజలకు తెలియచేసే విధంగా పని చేయడమే ఐటిడిపి ముఖ్య ఉద్దేశమని మొగిలేశ్వరరావు తెలిపారు.

గులాంగౌస్‌కు పిహెచ్‌డి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం

స్థానిక నిమ్రా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్స్ ఇంజనీరింగ్ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న సయ్యద్ గులాం గౌస్‌కు రాయలసీమ యూనివర్సిటీ పిహెచ్‌డి డిగ్రీ ప్రదానం చేసింది. గూలాం గౌస్ ప్రస్తుతం నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డిప్యూటీ డైరెక్టర్‌గా ఉన్నారు. ఈ సందర్భంగా గులాం గౌస్‌ను నిమ్రా విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ తమ్మిన నారాయణమూర్తి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అక్బర్ ఖాన్ తదితరులు అభినందనలు తెలిపారు.

24లోపు అక్విడెక్టుకు మరమ్మతులు చేయకుంటే

రైతులతో కలిసి సత్యాగ్రహ దీక్ష

● మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

ప్రజాశక్తి-అవనిగడ్డ : పులిగడ్డ అక్విడెక్టుకు ఆగస్టు 24వ తేదీ లోపు మరమ్మతు పనులు పూర్తి చేయకుంటే 25న రైతులతో కలిసి అక్విడెక్టు వద్ద సత్యాగ్రహ దీక్ష చేపడతానని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ హెచ్చరించారు. కష్ణా నదికి వరద తీవ్రత పెరగడంతో శనివారం పులిగడ్డ ఆక్విడెక్ట్ ను పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆక్యుడేక్టు వద్ద పడిన గుంతను దెబ్బతిన్న రైలింగ్ను రెగ్యులేటరీ వ్యవస్థను పరిశీలించి ఆయన విలేకరులతో మాట్లాడారు. 1936లో బ్రిటిష్ వారు పులిగడ్డ వద్ద ఆక్విడెక్టు నిర్మాణం చేపట్టడం ద్వారా దివిసీమలో 42 వేల ఎకరాల భూమి ఆనాడు సాగులోకి వచ్చిందన్నారు. 1977 సంవత్సరంలో మాజీ మంత్రి మండలి వెంకటకష్ణారావు ఎనిమిది అడుగుల వెడల్పు ఐదున్నర అడుగుల ఎత్తుతో మరో తొట్టె నిర్మాణం చేపట్టడంతో మరో 26 వేల ఎకరాల భూమి సాగులోకి వచ్చిందన్నారు. దీనితో కాలువలను సైతం అభివద్ధి చేయడం


దెబ్బతిన్న రైలింగును పరిశీలిస్తున్న బుద్ధ ప్రసాద్

జరిగిందన్నారు. అవనిగడ్డ, నాగాయలంక, కోడూరు మండలాల్లో వ్యవసాయం, 42 గ్రామాలకు తాగునీరు పులిగడ్డ ఆక్విడెక్టు మీద ఆధారపడి ఉందన్నారు. ఆనాటి నుండి ప్రభుత్వాలు ఎన్ని మారిన ఆక్విడెక్ట్ మరమ్మత్తుల కోసం ప్రతి ఏడాది నిధులు మంజూరు చేయడం అధికారులు రిపేరు చేయడం జరుగుతుందన్నారు. కానీ గత నాలుగు సంవత్సరాలుగా పూర్తిగా నిర్లక్ష్యం చేశారనీ, కనీసం మరమ్మతులు కూడా చేయకపోవడంతో కాలువలకు పోవలసిన నీరు సముద్రంలోకి పోయే విధంగా గోడలకు చిల్లులు పడ్డాయన్నారు. దాదాపు 85 సంవత్సరాల క్రితం నిర్మించబడ్డ ఆక్విడెక్ట్ పరిరక్షణపై రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధ వహించడం బాధాకరమని, దీని మనుగడపై నిపుణుల కమిటీ గతంలో ఇచ్చిన సలహాలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ఆక్విడెక్టును కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గత ఏడాది రూ 50 లక్షల రూపాయలతో టెండర్ పిలిచామని కాంట్రాక్టర్ పని చేయకుండా వెళ్లిపోయారని అధికారులు చెప్పడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అందువల్ల ఆగస్టు 25వ తేదీన ఆనాటి గవర్నర్ జనరల్ కుర్మా వెంకటరెడ్డి నాయుడు ప్రారంభించిన రోజుని ఆగస్టు 25వ తేదీ లోపు గతంలో మంజూరైన 50 లక్షల రూపాయలతో మరమ్మతు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని, లేని పక్షంలో ఆక్విడెక్ట్ కోసం వేలాది మంది రైతులతో సత్యాగ్రహ దీక్ష చేపడతానని బుద్ధ ప్రసాద్ హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండల వెంకటరామ్, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మాచవరపు ఆదినారాయణ, పార్టీ అధ్యక్షులు జనార్దన్ రావు, టిడిపి పార్టీ నేతలు రావిరతనగిరి, బండే రాఘవ, రేపల్లె రామ్మోహన్‌రావు, బడే సుబ్బారావు, ఘంటసాల రాజమోహన్రావు పాల్గొన్నారు


మర్లపాలెంలో నీట మునిగిన పొలాలు

వర్షాలతో నిండా మునిగిన రైతులు

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం పంచాయతీ పరిధిలోని మర్లపాలెం గ్రామంలో వర్షాలకు వందలాది ఎకరాల్లో వరి, పత్తి నీట మునిగాయి. పొలాల్లో మూడు అడుగుల ఎత్తున నీరు ప్రవహించడంతో చూసిన రైతులు కన్నీరు పెడుతున్నారు. ఎకరానికి పదివేల నుంచి 20వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని, ఐదు రోజుల నుంచి నీరు పొలంలోనే నిలిచిపోవడంతో పైరు మొత్తం పాడైపోతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వర్షాలకు తోడు చెరువు ఎగదన్నడంతో నీరంతా పొలాల మీదకు రావడంతో చేలన్నీ చెరువులను తలపిస్తున్నాయని చెప్పారు. పొలాల్లో నీరు బయటకు వెళ్లాలంటే నాలుగు రోజులు పడుతుందని, ఆ తర్వాత మళ్లీ కొత్తగా వరి నాట్లు వేయడంతో పాటు పత్తి సాగు చేసుకోవాల్సి ఉంటుందని చెప్తున్నారు. రైతుల చేతులు చిల్లి గబలేకపోవడంతో అప్పుల కోసం బ్యాంకుల వద్దకు పరుగులు తీస్తున్నారు. బ్యాంకులు రక్త హస్తాలు చూపించడంతో వ్యాపారుల వద్ద అధిక వడ్డీలకు అప్పులు చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో ఈ ఏడాది రైతులకు ఆదిలోనే వర్షాలు గట్టి దెబ్బ తీసాయి. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



వేలేరు రోడ్డు దుస్థితి చూడరూ..!

ప్రజాశక్తి-గన్నవరం(హనుమాన్‌జంక్షన్) : బాపులపాడు మండలంలోని వేలేరు వెళ్లే ప్రధాన రహదారి ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా రోడ్డు పూర్తిగా గోతులు పడి బురదమయంగా మారింది. ఈ రహదారి మీదుగా గ్రామస్తులు ప్రయాణం చేయాలంటే నరకయాతన పడవలసిన పరిస్థితి నెలకొంది. ఈ రహదారిపై వాహనదారులు వెళ్లాలంటే వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటు చేసుకుం టున్నాయి. ఈ రహదారిపై గోతుల్లో వర్షపు నీరు నిలిచిపోయి ద్విచక్ర వాహన చోదకులు చాలా ఇబ్బందులు పడవలసి వస్తుందని తెలిపారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, గోతుల మయంగా ఉన్న ఈ రోడ్డును బాగు చేయించి రహదారి సుగమం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు..

మహాశక్తి చైతన్య యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి-అవనిగడ్డ : టిడిపి అధికారంలోకి వస్తే చేపట్టబోయే సంక్షేమ కార్యక్రమాలను మహిళల వద్దకు తీసుకు వెళ్ళే దాన్లో భాగంగా అవనిగడ్డలో మహాశక్తి చైతన్య యాత్ర ను మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ శనివారం సాయంత్రం నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు బండే కనకదుర్గ ఆధ్వర్యంలో యాత్రను ప్రారంభించారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ మహాశక్తితో మహిళా శక్తిగా తీర్చిదిద్దేది తెలుగుదేశం పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని తులస అవనిగడ్డ రాజేష్ సెంటర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సింహాద్రి కాలనీలోని ఇంటింటికి వెళ్లి మహిళలను కలిసి టిడిపి అధికారంలోకి వస్తే మహిళలకు చేపట్టబోయే కార్యక్రమాలను వివరించారు. ఈ కార్యక్రమంలో చల్లపల్లి మండలం ఎంపీపీ కోట విజయ రాధిక, మోపిదేవి మండల ఎంపీపీ రావి దుర్గావాణి, పలువురు తెలుగు మహిళా కార్యకర్తలు పాల్గొన్నారు.



ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే పొలాలు మునక : టిడిపి

ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం మండల పరిధిలోని సీతారాంపురంలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నీట మునిగిన పంట పొలాలను శనివారం కొల్లు రవీంద్ర, కొనకళ్ళ నారాయణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగానే పంట పొలాలు నీట మునిగిపోయాయనీ, సమయానికి పూడికతిత తీసి ఉంటే ఈ విధంగా జరిగిండేది కాదు అన్నారు. నాలుగున్నర సంవత్సరాల నుంచి వైసిపి నాయకులకు కళ్ళు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నాలుగున్నర సంవత్సరాలుగా చెంచాడు మట్టి తీసి తియ్యకుండా, ఎక్కడ కమిషన్లు వస్తాయా ఎప్పుడు దండుకుందామా అనే ఆలోచన తప్ప రైతుల కోసం ఏనాడైనా ఆలోచించారా అని ప్రశ్నించారు. స్థానిక మాజీ మంత్రి పేర్ని నాని ఇక్కడ సొంతం గాలికి వదిలేసి ఎక్కడ ఆస్తులు కొల్లగొట్టాలి అక్రమాస్తులను ఎట్లా సంపాదించాలని ఆలోచనలో పడ్డారన్నారు. కొనకళ్ళ నారాయణరావు మాట్లాడుతూ


పొలాలు పరిశీలిస్తున్న కొల్లు రవీంద్ర, కొనకళ్ల నారాయణరావు

మచిలిపట్టనాన్ని ఎటువంటి అర్హత లేని కుమారుడికి అప్పజెప్పి రాజ్యాంగేతర శక్తులను ఉపయోగిస్తున్నారు. బందరులో దాదాపు 2500 ఎకరాలు వేరుశనగ పొలాలు ఉంటే మొత్తం నీటి మునిగి రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. తక్షణమే ప్రభుత్వం రైతులకు నష్టపరిహారం చెల్లంచాలన్నారు.నియోజకవర్గం పరిశీల కులు లుక్కా సాయి రామ్ గౌడ్ ,జిల్లా రైతు అధ్యక్షులు గోపు సత్యనారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి బత్తిన దాస్, కుంచె నాని పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి : వెనిగండ్ల


రైతులతో మాట్లాడుతున్న వెనిగండ్ల రాము

ప్రజాశక్తి - గుడివాడ : వ్యవసాయానికి కావలసిన మౌలిక వసతులు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని టిడిపి సీనియర్ నాయకులు వెనిగండ్ల రాము స్పష్టం చేశారు. గుడివాడ రూరల్ మండలం దొండపాడు, మల్లయ పాలెం, పర్నాస గ్రామాలలో శనివారం పర్యటించి దొండపాడు లో ఎల్.ఎస్ డ్రైన్, మోటూరు కాలువలను రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో రైతులదరిని కలుపుకుని వారి హక్కుల కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామన్నారు. గడిచిన నాలుగేళ్లుగా కాలువలు పూడిక తీయకపోవడమే ముంపునకు కారణమని రైతులు వెనిగండ్ల రాముకు వివరించారు. కాలువలు పూర్తిగా కంప, గడ్డితో పూడుకుపోయాయని ప్రొక్లైన్ ఏర్పాటుచేసి కంపని తొలగించాలని రాముని కోరారు. రైతుల సమస్య విన్న వెనిగండ్ల ప్రొక్లైన్ ఏర్పాటు చేసి సమస్య పరిష్కారం అయ్యేందుకు కషి చేస్తానని భరోసా ఇచ్చారు. నష్టపోయిన రైతుల్ని ప్రభుత్వం ఆదుకో వాలన్నారు.

కూరగాయలు, తాగునీరు పంపిణీ : ఇళ్ల చుట్టూ మోకాలి లోతు వరద నీటిలో మగ్గుతున్న నంది వాడ మండలం వెన్ననపూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము సమకూర్చిన నిత్యవసర సరుకులను ఆయన సోదరుడు వెనిగండ్ల రామకష్ణ శనివారం పంపిణీ చేశారు. మోకాలి లోతు నీటిలో ఇంటింటికి వెళ్లి వివిధ రకాల కూరగాయలతో ఉన్న ఐదు కేజీల బ్యాగులను గ్రామస్తులందరికీ అందజేశారు.

మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : మధ్యాహ్న భోజన కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, మధ్యాహ్న భోజనాన్ని స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పవద్దని, అధిక ధరలు పెరిగిన సందర్భంగా ధరలు పెంచాలని జీతాలు పెంచాలని మధ్యాహ్న భోజన ఉపాధ్యక్షులు గంగాధర ప్రసాద్ అన్నారు. శనివారం పమిడిముక్కల మండలం లోని వీరంకిలాకు బంగ్లా వద్ద కార్మికుల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఈనెల 31వ తేదీన మచిలీపట్నంలోని కలెక్టరేట్ వద్ద జరిగే నిరసనను జయప్రదం చేయాలని కోరారు. వర్షాల్లో కూడా కష్టపడి పనిచేస్తున్న మధ్యాహ్న భోజన కార్మికులకు జీతాలు పెంచాలని, మెనూలో మార్పు ప్రకారం ధరలు నిర్ణయించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం కార్మికుల సంఘం అధ్యక్షుడు కొడాలి యేసు, నాగలక్ష్మి, భవాని తదితరులు పాల్గొన్నారు




ఎంఎల్ఎకు వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం నాయకులు

రైతులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి- ఘంటసాల : ఇటీవల ఏర్పడిన అల్పపీడన ప్రభావం వల్ల పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరుతూ అవనిగడ్డ నియోజకవర్గ ఏపీ రైతు సంఘం ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు సింహాద్రి రమేష్ బాబుకు శనివారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా రైతు సంఘం నాయకులు మాట్లాడుతూ అధిక వర్షపాతం వల్ల జరిగిన నష్టాన్ని వెంటనే ఇనామినేషన్ వేయాలని, ఎకరానికి పదివేల రూపాయలు వరి విత్తనాలు నష్టపరిహారంగా అందించాలని, ట్రైన్లలో పేరుకుపోయిన గొర్రపడేక్క తోటి కాడను వెంటనే తొలగించాలని, గుండెరు పై పడిన గండిని వెంటనే మరమ్మత్తులు చేయించాలని, కౌలు రైతులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు, యద్దనపూడి మధు, మహమ్మద్ కరిముల్లా పాల్గొన్నారు.

వరద బాధితులను పరామర్శించకపోవడం దారుణం

ప్రజాశక్తి-గుడివాడ : వరదల కారణంగా అనేక కష్టాలు పడుతున్న గుడివాడ నియోజకవర్గ ప్రజలను ఎమ్మెల్యే కొడాలి నాని కనీసం పరామర్శించకపోవడం దారుణమని మచిలీ పట్నం పార్లమెంట్ టిడిపి సోషల్ మీడియా కో కన్వీనర్ అసిలేటి నిర్మల ఆరోపించారు. గుడివాడ వెనిగండ్ల కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రతిపక్ష నాయకుల సైతం ప్రజల వద్దకు వెళ్లి సహాయక చర్యలు చేపడితే ఎమ్మెల్యే కొడాలి నాని మాత్రం కనీసం ప్రజలకు కనపడకపోవడం దారుణమని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్కా భూలక్ష్మి, మల్లికా భేగం, మెటోరా తదితరులు పాల్గొన్నారు.

పెఉరుగుతున్న పాము కాట్లు

చల్లపల్లి సిహెచ్‌సిలో 40 మందికి చికిత్స

నెలలో 150 మంది బాధితులు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

చల్లపల్లి మండలం పాగోలుకు చెందిన పోతార్లంక అంజియ్య శనివారం తెల్లవారు జామున మూడు గంటలకు ఇంటి నుంచి బయటకు అడుగు పెట్టాడో లేదో గడప వద్ద పొంచి ఉన్న పాము కాటేసింది. మంగళపురం గ్రామానికి చెందిన గొరిపర్తి వెంకటేశ్వరరావు పొలంలో గట్లు పని చేస్తుండగా పాము కాటేసింది. ఇలా మూడు రోజుల్లోనే కృష్ణాజిల్లా చల్లపల్లి, ఘంటసాల, మోపిదేవి మండలాలకు చెందిన 40 మంది పాముకాట్లకు గురయ్యారు. చల్లపల్లి కమ్యూనిటీ హెల్త్‌సెంటర్ (సిహెచ్‌సి)లో చికిత్స పొందుతున్నారు. ఇది ఈఒక్క మూడు మండలాలకే పరిమితం కాలేదు. జిల్లాలోని ఇతర ప్రాంతాల్లోనూ పాముకాట్లు అధికమయ్యాయి. జిల్లావ్యాప్తంగా ఈనెల 1 నుంచి 29వ తేదీ వరకు మొత్తం 150 మంది పాముకాట్లకు గురయ్యారు.

కాల్వలు, డ్రైన్ల గట్ల మరమ్మతులు నాలుగేళ్లుగా నిలిచిపోయాయి. దీంతో అవి ముళ్ల పొదలు నిండిపోయాయి. పాములకు ఆవాసాలుగా మారాయి. వ్యవసాయ కార్మికులు, రైతులు వ్యవసాయ పనులు చేసే క్రమంలో గట్లలో పొంచి ఉన్న పాములు కాట్లు వేస్తున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలకు కాల్వలు, డ్రైన్ల గట్లు, పొలాలు నీటిలో మునిగాయి. దీంతో పొలాలు, గడ్లపై నుండి పాములు వెలుపలకు వస్తున్నాయి. జనావాసాల్లోకి చేరుతున్నాయి. ఇళ్ల వద్ద, పశువుల చావిళ్ల వద్ద సైతం దొరికిన వారిని కాటు వేస్తున్నాయి. పాము కాటుకు గురైన వ్యక్తిని సకాలంలో అందుబాటులో ఉన్న ఆస్పత్రికి తీసుకెళ్లి చికిత్స అందిచండం ద్వారా ప్రాణాపాయం నుంచి రక్షించవచ్చు.

పిహెచ్‌సిల్లో మందులు : జి.గీతాబాయి, జిల్లా వైద్య ఆరోగ్యాధికారి

ప్రతి ఏటా వర్షాకాలంలో పాముకాట్లు ఎక్కువగా ఉంటున్నాయి. పాము కాటుకు గురైన వారి ప్రాణాలు రక్షించేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నాం. పాముకాటుకు గురైన వ్యక్తిని ఆలస్యం కాకుండా త్వరగా సమీపంలోని ఆస్పత్రికి తరలించాలి. జిల్లాలోని 50 పిహెచ్‌సిలు, కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లు (సిహెచ్‌సి)ల్లో యాంటీ స్నేక్ వీరం ఇంజక్షన్లను అందుబాటులో ఉంచాం. రాత్రుళ్లు కూడా చికిత్స అందించడానికి పిహెచ్‌సిల్లో డాక్టర్లు, నర్సులకు ట్యూటీలు వేశాం.

రాయితీ టమోటా విక్రయాలు మూడు నాళ్ల ముచ్చటేనా

రైతు బజార్లకు సరఫరా నిలిపివేత

బహిరంగ మార్కెట్లో ధర రూ. 160

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

టమోటా ధరలు బహిరంగ మార్కెట్లో చుక్కలనంటాయి. కిలో టమోటా ధర రూ.160కి చేరింది. దీంతో వినియోగదారులు ప్రభుత్వం రాయితీపై ఇచ్చే టమోటా కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారు. రైతు బజారుకు అవి ఎప్పుడు వస్తాయని ఆరా తీస్తున్నారు. అయితే కృష్ణాజిల్లాలోని రైతు బజార్లకు మంగళ, శనివారాల్లో రావాల్సిన రాయితీ టమోటా నిలిచిపోవడం వినియోగదారుల్లో అయోమయం నెలకొంది.

టమోటా ధర కిలో రూ.160కి పెరిగిన తరుణంలో దేశంలో మరెక్కడా లేనివిధంగా రాష్ట్రంలో కిలో రూ.50కే అందిస్తున్నామని ప్రభుత్వం ప్రకటించింది. గత నెల 28వ తేదీ నుంచి అందుకు అవసరమైన ఏర్పాట్లు చేసింది. టమోటా ధరలు అదుపులోకి వచ్చే వరకు రాయితీ టమోటాను రైతు బజార్లలో విక్రయిస్తామని తెలిపింది. దీంతో వినియోగదారులు ఆసక్తి చూపారు. మచిలీపట్నం మెయిన్, రాజుపేటలతోపాటు పెడన, గుడివాడ, కంకిపాడు, గన్నవరం, ఉయ్యూరు, చల్లపల్లి, కూచిపూడి తదితర ఎనిమిది కేంద్రాల్లోని రైతు బజార్లలో మంగళవారం, శనివారాల్లో నాలుగు పర్యాయాలు రాయితీపై టమోటాలను విక్రయించారు. వినియోగదారులు క్యూలో నిలబడి కొనుగోలు చేశారు. ఆధార్, సెల్ నంబర్లను పరిశీలించి రైతు బజార్లలో ఒక్కో వినియోగదారునికి కిలో చొప్పున విక్రయించారు. అయితే ఈనెల 18 నుండి 29వ తేదీ వరకు ప్రభుత్వం రైతు బజార్లకు టమోటా సరఫరాను నిలిపివేసింది. ఈ నేపథ్యంలో బహిరంగ మార్కెట్లో కిలో టమోటా ధర రూ.160కి చేరింది. టమోటా కోసం రైతు బజార్లకు వచ్చిన వినియోగదారులు నిరాశకు గురవుతున్నారు. రాయితీ టమోటా విక్రయాలను పునరుద్ధరించాలని వారు కోరుతున్నారు.

IN THE COURT OF THE PRL SENIOR CIVIL JUDGE: GUDIWADA
E.P 7/2023 in O.S.No. 7/2018

Between:-
Nerusu Subhash Chandra Bose
...Petitioner/D.H.R
And
Alla Sudha Rani W/o Lavu Seshu Kumar,
Hindu, Aged 54 years, Employee,
R/o D.No.10/154-44-B, Gudiwada,
Krishna District ...Respondant/J.D.R

పై నెంబరు E.P లో Respondant/J.D.Rకు నోటీసు అమలు నిమిత్తం ది.18-08-2023 నాటికి వాయిదా అయి ఉన్నది. కావునా వాయిదా రోజు ఉదయం 10-30 గంటలకు Respondant/J.D.R స్వయంగా కానీ, ప్లీడరు ద్వారా కానీ పై కోర్టు వారి ఎదుట హాజరై ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల పరోక్షముగా తీర్మానించబడునని యిందు మూలముగా తెలియపర్చడమైనది.

వాయిదా తేది:18-08-2023

ఇట్లు
కె.మురళి,
అడ్వకేట్ ఫర్ పిటీషనర్/డి.హెచ్.ఆర్,
సెల్:9440117659

నాగావళికి పలువురు నేతల నివాళి

తిరువూరు, విస్సన్నపేట : తిరువూరు మాజీ ఏఎంసీ చైర్మన్ మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి (సూరెడ్డి) సతీమణి నాగావళి (65) అనారోగ్యం కారణంగా హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున మరణించారు. విస్సన్నపేట మండలం పుట్రెల గ్రామంలోని సూర్యనారాయణరెడ్డి స్వగృహం వద్ద ఉంచిన నాగావళి భౌతికకాయంపై ఎంఎల్‌ఎ రక్షణనిధి పూలమాలవేసి నివాళులర్పించారు. ఇంకా నియోజకవర్గంలోని పలువురు ప్రజా ప్రతినిధులు, వైసిపి నేతలతోపాటు సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు, పట్టణ కార్యదర్శి మేకల జ్ఞానరత్నం తదితరులు కూడా ఆమె భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఆమె మృతికి సంతాపం తెలిపి కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.





వేలం ప్రకటన
మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. 91/2022 in O.S. 464/2021
(On the file of Junior Civil Judge Court Vijayawada)

బిట్వీన్ :
కోన బాలాజీ ... D.Hr.
మరియు
ముల్లు కృష్ణ ... J.Dr.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట ది. 14-8-2023వ తేదీన ఉదయం 10-30 గం.ల నుండి వేలం వేయబడును. కావున పాడుకొన దలచిన వారు పాటలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు :

కృష్ణాజిల్లా, మచిలీపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా గూడూరు మండలం, మల్లవోలు గ్రామంలో యున్నటువంటిన్నీ యీ నెంబరు దావా బాకీకి హామీగా ఎటాచ్‌మెంట్ బిఫోర్ జడ్జిమెంటు కాబడినటువంటిన్నీ యీ నెంబరు డిక్రీ బాకీ క్రింద వేలం కావలసిన J.Dr యొక్క స్థిరాస్తి వివరం : R.S.No.820-1 లో య. 0-50 సెంట్లు=0.202 హెక్టార్లు శేరీపల్లం భూమికి హద్దులు :-
తూర్పు : మూడు లింకుల వెడల్పు గల పంటబోదె, బెజవాడ వెంకటస్వామి గారి భూమి
దక్షిణం : కళ్లేపల్లి సహదేవుడు, వగైరాల భూమి
పడమర : పంటబోదె
ఉత్తరం : మూడులింకుల వెడల్పు గల పంటబోదె అవతల కూనపరెడ్డి ఆంజనేయమ్మ వగైరాల భూమి.
డిహెచ్‌ఆర్.కిమ్మత్తు : (Per Acre) రూ.5,00,000/-
అమీనా కిమ్మత్తు : (Per Acre) రూ.20,00,000/-
రిజిస్ట్రారు వారి కిమ్మత్తు: (Per Acre) రూ.15,00,000/-

N.B.:-ఇ.సి. దాఖలా 1వ ఎంట్రీ ప్రకారం ది.27-12-2021వ తేదీన జె.డి.ఆర్. సంకుల మనీషా గారి పేరున వ్రాయించి ఇచ్చిన క్రయ దస్తావేజు జప్తు దరిమిలా అయివున్నందున లోబడనవసరం లేదు.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వేలం తేది : 14-8-2023

మచిలీపట్నం
ది.29-7-2023

సిహెచ్.వి.ఫణి కేశవరావు
డి.హెచ్.ఆర్. తరపున న్యాయవాది
మచిలీపట్నం.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం 1వ అదనపు జిల్లా న్యాయమూర్తి వారి కోర్టులో
A.S. No. 34/2022

బిట్వీన్
అగస్తి విష్ణుమూర్తి .... అప్పెలెంటు
మరియు
బొప్పా సత్యనారాయణ ప్రసాద్ అండ్ అదర్స్
... రెస్పాండెంట్స్

To,
1st Respondent :
బొప్పా సత్యనారాయణ ప్రసాద్, తండ్రి (లేటు) ఆంజనేయులు, డోర్ నెం.24-27-26, టెంపుల్ దుర్గా అగ్రహారం, విజయవాడ-3.

పై నెంబరు ఎ.ఎస్.లో 1వ రెస్పాండెంట్ అయిన మీకు శ్రీ కోర్టువారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకోనందున పేపరు ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదాతేది : 11-8-2023నకు అయివున్నది. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానించ బడునని యిందుమూలముగా తెలియ జేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది: 11-8-2023

మచిలీపట్నం
తేది:29-7-2023

ఇట్లు
O.S.A. శివకుమార్
అడ్వకేట్, మచిలీపట్నం.

మొదటిపేజీ తరువాయి

నిండా మునిగిన కౌలు రైతు

లక్షల మందిలో నాలుగోవంతు మందికే ప్రభుత్వం పంటసాగు హక్కు ధృవీకరణ పత్రాలు (సిసిఆర్‌సిలు) ఇస్తోంది. అయినా హక్కు ధృవీకరణ పత్రాలు పొందిన కౌలు రైతులకు కూడా బ్యాంకు రుణాలు నామమాత్రంగానే అందుతున్నాయి. ఈ సీజన్లో ఇంకా కౌలు రైతులకు రుణాల మంజూరు ప్రక్రియను బ్యాంకర్లు చేపట్టలేదు. దీంతో వారు ప్రైవేటు వ్యాపారులను ఆశ్రయించి అధిక వడ్డీలకు అప్పులు చేసి పంటలు సాగు ప్రారంభించారు. 1.29 లక్షల ఎకరాల్లో వరి పంట మునిగిపోయి పనికిరాకుండా పోవడంతో దిక్కుతోచని పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. మరోసారి సాగుచేసి పంటలు బాగా పండితే చేసిన అప్పులు తీరతాయని కొందరు సాగుకు ఉపక్రమిస్తున్నారు. మళ్లీ అప్పుల కోసం ప్రైవేటు వ్యాపారుల వద్దకు ప్రదక్షిణలు చేస్తున్నారు.

రూ.2. 38 లక్షలు అప్పు చేశా

మట్టా రామ్మోహనరావు, మాజేరు, చల్లపల్లి మండలం

నాయకు రెండెకరాల సొంత భూమి ఉంది. 14 ఎకరాలు కౌలుకు తీసుకున్నాను. ఎకరానికి రూ.21 వేల చొప్పున రూ.1.68 లక్షలు ముందస్తు కౌలుగా చెల్లించా. ఆరు ఎకరాలు వెద పద్ధతిలో వరి సాగు చేశా. మరో ఎనిమిది ఎకరాల్లో నాట్లు వేయడానికి అవసరమైన వరి నారు పెంచా. వెద పద్ధతిలో సాగు చేసిన వరికి ఎకరాకు రూ.7 వేల చొప్పున మొత్తం రూ.42 వేలు, ఎనిమిది ఎకరాలు రెండుసార్లు దుక్కి దున్ని, విత్తనాలు కొని నారు పెంచడానికి ఎకరానికి రూ.3,500 చొప్పున రూ.28 వేలు ఖర్చు చేశా. మొత్తం రూ.2.38 లక్షలు అప్పులు చేసి పెట్టుబడి పెట్టా. అప్పర్ లంకపల్లి డ్రైన్ పూడిపోయి నీరు ఎగదన్నడంతో నేను సాగు చేస్తున్న పొలంతోపాటు 200 ఎకరాలు ముంపునకు గురయ్యాయి. నాలుగురోజులు నీటిలోనే ఉండటంతో కుళ్లిపోయింది. ముందుగానే కౌలు చెల్లించడంతో మరోసారి అప్పులు చేసి సాగు చేయక తప్పదు.



పండకపోయినా కౌలు చెల్లించాలి

చాగంటిపాటి సుబ్బారావు, కౌలు రైతు,

బద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు మండలం.

మూడెకరాల పొలం కౌలుకు తీసుకున్నా. సాగుకు వ్యాపారుల నుంచి అప్పులు తెచ్చా. దుక్కులు, దమ్ములు, నాట్లు, ఎరువులకు ఎకరాకు రూ.20 వేల చొప్పున 60 వేలు ఖర్చు చేశా. పండినా పండకపోయినా ఎకరానికి 17 బస్తాలు కౌలు చెల్లించాలి. ఒప్పందం రద్దు చేసుకుని కౌలు వదిలేయడానికి వీలు లేదు. మళ్లీ అప్పులు తీసుకుని పంటలు సాగు చేయాల్సిందే.

ప్రభుత్వం ఆదుకోవాలి

కన్నా ప్రసాద్, కౌలు రైతు, బద్రిరాజుపాలెం, తోట్లవల్లూరు మండలం

రెండెకరాలు కౌలుకు తీసుకుని పంటసాగుకు రూ.40 వేలు పెట్టుబడి పెట్టా. కాల్వలో గుర్రపుడెక్క, తూడు అడ్డంపడి పొలంలోకి నీరు చేరి చెరువులా మారిపోయింది. ఎన్ని ప్రయత్నాలు చేసినా పొలంలో నిలబడిన నీరు బయటకు వెళ్లడం లేదు. కౌలు రైతులకు పరిహారం ఇచ్చి ప్రభుత్వం ఆదుకోవాలి.

విఎంసి కౌన్సిల్‌లో సమగ్ర చర్చ అవసరం

నేపథ్యంలో విఎంసికి విద్యుత్ సబ్సిడీ ఇచ్చేవిధంగా కౌన్సిల్ తీర్మానించి, ప్రభుత్వం ఆమోదించే విధంగా అధికార వైసిపి ప్రజాప్రతినిధులు ప్రయత్నించాలని కోరారు. సింగ్‌నగర్‌వైపు ట్రాఫిక్ భారీగా పెరిగినందున రెండో ఫ్లైఓవర్‌ను తక్షణమే నిర్మించేలా సెంట్రల్ ఎంఎల్‌ఎ విష్ణు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమృత్-2 పథకం కింద రూ.72 కోట్లతో మంచినీటి సరఫరా వ్యవస్థకు నీటి మీటర్లు ఏర్పాటు చేసి ప్రతి నీటి బొట్టుకూ ఖరీదు కట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికే 22 శాతం ఆస్తి పన్ను పెరిగిందని, నీటి ఛార్జీల భారం కూడా కలిస్తే ఏకంగా 35 శాతం నుంచి 40 శాతం వరకు నగర ప్రజలపై భారం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో అమృత్-2 పథకాన్ని రద్దు చేయాలని కోరారు. నిలిచిపోయిన గుణదల ఫ్లైఓవర్, వాంబేకాలనీ, మధురానగర్ ఆర్‌యుబిల నిర్మాణం పున:ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. స్టామ్ వాటర్ డ్రైనేజి పనులు, సీజనల్ వ్యాధులపైనా కౌన్సిల్‌లో చర్చించాలని కోరారు. సిపిఎం ఫ్లోర్‌లీడర్ సత్యబాబు మాట్లాడుతూ ఈనెల 31న జరిగే కౌన్సిల్ సమావేశంలో ప్రజాసమస్యలపై చర్చించడానికి విపక్షాలకు కూడా అవకాశం కల్పించాలని కోరారు. 218 ప్రతిపాదనలు, 11 ప్రశ్నలతో రూపుదిద్దుకున్న కౌన్సిల్ అజెండాపై సమగ్రమైన చర్చ జరిపి, ప్రజాసమస్యలు పరిష్కార దిశగా కౌన్సిల్‌ను నిర్వహించాలని కోరారు.

వేగంగా బందరు పోర్టు పనులు

దశలో బీచ్ రోడ్డు నుండి బ్రేక్ వాటర్ వరకు మెటీరియల్ తరలించేందుకు తాత్కాలిక రహదారి పనులు పూర్తయ్యాయన్నారు. ఈరహదారి శాశ్వత అభివద్ధి పనులు వెంటనే ప్రారంభించి రెండు మూడు దశల్లో రహదారి అభివద్ధికి సంబంధించి భూ సేకరణ పనులు వేగవంతం చేస్తామన్నారు. సౌత్ బ్రేక్ వాటర్ పనులు 280 మీటర్ల వరకు పూర్తికాగా, నార్త్ బ్రేక్ వాటర్ పనులు వేగవంతం చేస్తున్నామని తెలిపారు. టర్నింగ్ సర్కిల్ ఏరియా వద్ద ల్యాండ్ సైడ్ డ్రెడ్జింగ్ పనులు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డిఆర్ఒ ఎం.వెంకటేశ్వర్లు, ఆర్‌డిఒ ఐ.కిషోర్, మచిలీపట్నం పోర్టు డెవలప్మెంట్ కార్పొరేషన్ ఇడి విద్యాశంకర్,

మహారాజశ్రీ విజయవాడ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి కోర్టు వారి దివ్యసముఖము నందు
I.A. No.449/22 in I.P. No.61/2022

బిట్వీన్:
వేములకొండ దుర్గాప్రసాద్ ..... వాది
మరియు
గుండ వెంకటేశ్వరరావు మరి ఒకరు ... ప్రతివాదులు
టు,
ఆర్-2: దారా ఆలియాస్ గుండ నాగస్వాతి లలిత రసజ్ఞ, భర్త. కిరణ్ కుమార్, డోర్ నెం.15-72, మైన్‌రోడ్, కొండపల్లి, ఇబ్రహీం పట్నం మండలం, (ఎన్‌టిఆర్), కొండపల్లి పోస్ట్.

పై నెంబరు దావా నందు శ్రీ కోర్టు వారి అందు వాది మీ పై దావా షెడ్యూలు ఆస్తిని గురించి creditor insolvency petition నిమిత్తం దాఖలు చేసి శ్రీ కోర్టు వారి నుండి ఎన్ని పర్యాయములు మీకు సమన్లు పంపి నన్నూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు మీరు ది.03-08-2023వ తేదీ ఉదయం గం.10.30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలసినది అని లేనియెడల మీ పరోక్షము నందు తీర్మానించబడునని ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

/// కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///
వాయిదా తేది: 03-08-2023

సంపర దుర్గా శ్రీనివాసరావు
వాది తరపున న్యాయవాది
సెల్: 9848018456

BEFORE THE MOTOR VECHICLE ACCIDENT CLIME TRIBUNAL -CUM- II ADDL. DISTRICT JUDGE AT VIJAYAWADA
M.V.O.P. No. 52/2017

Between:
Modugu Sudha Rani .... Petitioner
AND
Vallapu Lakshman and Two others
... Respondents

To,
R1: Vallapu Lakshman, S/o Gopaiah, Driver of Lorry bearing No.AP 37V 8749, R/o. D.No.41-21-118/1, Krishnalanka, Vijayawada-13.

పై నెంబరు పిటిషన్‌లోని 1వ రెస్పాండెంట్ అయిన మీకు పై కోర్టు వారు మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ నోటీసు ద్వారా మీ యొక్క హాజరు నిమిత్తం ది.18-8-2023న ఉదయం గం.10.30 ని.లకు మీరు స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోవలెను లేని యెడల పై పిటిషన్ మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

G. Prabhu Das, V.V. Ravi Kumar
Advocates for Petitioners
Vijayawada.

రాష్ట్రస్థాయి క్యారమ్స్ పోటీలు ప్రారంభం



మాట్లాడుతున్న పేర్ని కృష్ణమూర్తి

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : ఆటలు మానసిక ఆనందాన్ని అందిస్తాయని కష్ణ, గుంటూరు రీజియన్ వైయస్సార్ యూత్ విభాగం అధ్యక్షులు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) అన్నారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్లోని బొర్ర నటేష్ కన్వెన్షన్ హాలులో మూడు రోజుల పాటు జరగబోయే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యారమ్స్ పోటీలు శనివారం ప్రారంభమయ్యాయి. ప్రత్యేక అతిథిగా అంతర్జాతీయ క్యారమ్స్ క్రీడాకారుడు కె శ్రీనివాస్, ముఖ్య అతిథి గుంటూరు ఉభయ జిల్లాల వైయస్సార్సీపి యువజన అధ్యక్షులు పేర్ని కష్ణమూర్తి (కిట్టు), 9వ డివిజన్ కార్పొరేటర్ రామిశెట్టి వాణిశ్రీ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా పేర్ని కిట్టు మాట్లాడుతూ ఇండోర్ గేమ్స్ అయినా అవుట్ డోర్ గేమ్స్ అయినా మానసిక ఆనందాన్ని, ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని అందిస్తాయన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్యారమ్స్ పోటీలు మూడు రోజులు మచిలీపట్నంలో నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. మొదట 40 రౌండ్లలో 20 మంది ఎంపిక అయ్యారు. ఇతర ప్రదేశాల నుండి వచ్చిన ఆటగాళ్లకు వసతి సౌకర్యం నిర్వాహకులు ఏర్పాటు చేశారు. మొదటి బహుమతి రూ 10 వేలు, రెండవ బహుమతి రూ 8 వేలు, తతీయ బహుమతి రూ 6 వేలు, నాలుగో బహుమతి రూ 4 వేలు, కన్సోలేషన్ బహుమతి రూ 500 ఇవ్వనున్నారు. ఫైనల్స్ విజేతలకు రాష్ట్ర పర్యాటక, సాంస్కతిక యువజన అభ్యుదయ శాఖ కష్ణాజిల్లా ఇన్చార్జ్ మంత్రి ఆర్కే రోజా, మాజీ మంత్రి పేర్ని వెంకటరామయ్య చేతులు మీదుగా బహుమతులు ప్రధానం చేయను న్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్యారమ్స్ సంఘ ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ అజీజ్ కష్ణాజిల్లా క్యారమ్స్ ప్రధాన అధ్యక్షులు గుగ్గిళ్ళ శివరామకష్ణ, ఉపాధ్యక్షులు గౌర హరి కష్ణంరాజు, కార్యదర్శి జైపాల్ సింగ్, ఉపకార్యదర్శి ఎండి సర్దార్ రహీం, కోశాధికారి విన్నకోట ప్రసాద్, కొల్లూరి దినేష్ కుమార్, ఈసీ మెంబర్స్ శ్రీధర్, జి సుధీర్, చిట్టా రామకష్ణ, ఆచంట రవికుమార్, ప్రముఖ క్యారమ్స్ ఆటగాళ్ళు పాల్గొన్నారు.

యోగాతో మానసిక ప్రశాంతత



విజేతలకు బహుమతులు అందజేసున్న దృశ్యం

ప్రజాశక్తి-ఉయ్యూరు : మానసిక ఉల్లాసం, ఆరోగ్యానికి యోగా ఎంతగనో ఉపయోగ పడుతుందని ఉయ్యూరు చైరన్ వల్లభనేని సత్యనారాయణ అన్నారు. యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో శ్రీగణపతి సచిదానంద జ్ఞాన బోధ సభ ఆవరణలో శనివారం జిల్లా స్థాయి యోగా పోటీల ప్రారంభించారు. సబ్జూనియర్, జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో పలు ప్రాంతాలనుండి బాల బాలికలు పాల్గొన్నారు. ఈ పోటీల్లో గెలుపొందిన వారు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాలొంటారని నిర్వాహకుడు జి.శివరామకష్ణప్రసాద్ తెలిపారు. పోటీల్లో విజేతలకు శ్రీ శ్రీనివాస విద్యా సంస్థల చైర్మన్ పరుచూరి శ్రీనివాసరావు బహుమతులు అందజేశారు. లయన్స్ క్లబ్ మాజీ అధ్యక్షుడు నూకల సాంబశివరావు, లక్ష్మీనారాయణ, ఉమామహేశ్వర రావు, దత్త ఆశ్రమ చైర్మన్ మంజుల తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

సీఫుడ్స్‌తో ఆరోగ్య ప్రయోజనాలు

ప్రజాశక్తి-చల్లపల్లి : సీ ఫుడ్స్ వినియోగం ద్వారా పలు రకాల ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు అన్నారు. స్థానిక అంబేద్కర్ సదన్‌లో ఆయన శనివారం మాట్లాడుతూ విజయవాడలోని ఎ కన్వెన్షన్ సెంటర్ నందు జరుగుతున్న రెండవ సీ ఫుడ్ ఫెస్టివల్ ను సందర్శించిన్నట్లు చెప్పారు . అక్కడ పలు రకాల స్టాల్స్ లో ప్రదర్శించిన సముద్ర ఆహార ఉత్పత్తులను పరిశీలించా మన్నారు. గోదావరి నది తీరంలో లభించే అరుదైన పులసజాతి చేపల పులుసు రుచికరంగా, అద్భుతంగా ఉందన్నారు. ప్రభుత్వం సి ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించడం ద్వారా మత్స్యకారులను ప్రోత్సహించే ప్రయత్నం చేయడం హర్షనీయమని అన్నారు.



మహిళలకు సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : సహాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బొర్రపోతుపాలెం యూత్ ఫెడరేషన్ సహకారంతో మహిళలకు 5వ బ్యాచ్ ఉచిత కుట్టు మిషన్ శిక్షణా తరగతులు ముగింపు సర్టిఫికేట్ల ప్రధాన కార్యక్రమం శనివారం జరిగింది. అన్ని రకాల కుట్టు సంబంధిత కోర్సులు నేర్చుకున్న వారికి సర్టిఫికెట్లను గ్రామ మహిళా సమైఖ్య భవనంలో అందజేశారు. సహాయ ఫౌండేషన్ చైర్మన్ ఉస్మాన్ భాషా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టే నాగ సుశీల, గ్రామ మాజీ సర్పంచ్ నట్టే ప్రసాదరావు, బొర్రపోతుపాలెం యూత్ ఫెడరేషన్ చైర్మన్ ఎలకుర్తి విష్ణు, గ్రామ స్వయం సహాయక సంఘాల బుక్ కీపర్ తమ్మన నాగమణి, సహాయ ఫౌండేషన్ ఉపాధ్యక్షులు మామిడి ప్రసాదరావు, కోశాధికారి తాత సాయిరాం, జాయింట్ సెక్రటరీ అలుగురి అజయ్, మీడియా విభాగం చైర్మన్ కాగిత శంకర సాంబశివరావు పాల్గొన్నారు.

జగనన్న కాలనీల్లో జనసేన నిరసన

ప్రజాశక్తి-అవనిగడ్డ : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకటించిన జగనన్న ఇళ్లు ఎమ్మెల్యేలకు మాత్రమే లబ్ధి కలిగించాయని, వారు దోచుకోవడానికే ఉపయోగ పడ్డాయని జనసేన జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం అవనిగడ్డలోని కరకట్ట కింద నిర్మిస్తున్న జగనన్న లేఔట్ లో సమస్యలను రామకష్ణ జనసేన బందంతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ లేఅవుట్ల ఏర్పాటుకు భూముల కొనుగోలులో ఎమ్మెల్యేలు కమిషన్లు దండుకున్నారని ఆరోపించారు. లేఔట్లలో కనీసం రోడ్లు కూడా వేయకుండా గహాలు ఎలా నిర్మించుకుంటారని ప్రశ్నించారు. గహ నిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ కు బూతులు తిట్టడం తప్ప తన శాఖపై శ్రద్ధ లేదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మతి వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షులు రాజనాల వీరబాబు, పార్టీ అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, రాష్ట్ర మత్స్యకార వికాస విభాగం కార్యదర్శి లంకె యుగంధర్, అవనిగడ్డ మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు, ఎంపీటీసీ సభ్యులు బొప్పన భాను తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** ఫెయిల్యూర్ ఆఫ్ జగనన్న కాలనీ కార్యక్రమంలో భాగంగా మచిలీపట్నం నియోజకవర్గ ఇన్చార్జి బండి రామకృష్ణ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని కరగ్రహారం లోని జగనన్న కాలనీని సందర్శించి వినూత్నంగా పడవలో ప్రయాణం చేసి నిరసన తెలిపారు.ఈ సంద ర్భంగా రామకష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలోనే ఆదర్శ వంతంగా మచిలీపట్నం జగనన్న కాలనీ మారుస్తాం అన్న పేర్ని నాని మాటలు ఇప్పుడు ఏమయ్యాయని ప్రశ్నిం చారు. ప్రజలు నివసించడానికి నాణ్యమైన స్థలాలు మచిలీపట్నం చుట్టుపక్కల ఎన్నో ఉన్నప్పటికీ లోతట్టు ప్రాంతాలైన కరగ్రహారం లోనే ఇవ్వడానికి గల కారణం ఏమిటో ప్రజలకు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమం మచిలీపట్నం జనసేన పార్టీ మండల అధ్యక్షులు గల్లా తిమోతి, జిల్లా ఉపాధ్యక్షులు వంపుగడవాలా చౌదరి, జనసేన నాయకులు కొట్టే వెంకట్రావు, నరేష్, కొండ, కర్రి మహేష్, మణిబాబు, ఎండి భాష తోట భాస్కరరావు పాల్గొన్నారు.



అవనిగడ్డలో...



మచిలీపట్నంలో..

ప్రజాశక్తి-కోడూరు : జగనన్న ఇల్లు పేదలకు కన్నీళ్లు తెప్పిస్తున్నాయని రాష్ట్ర మత్స్య వికాస విభాగ కార్యదర్శి లంకె యుగంధర్‌రావు అన్నారు. శనివారం కోడూరు శివారు స్వతంత్ర పురం జగనన్న లేఔట్లను స్థానిక జనసేన నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా జగనన్న లేఔట్లలో రోడ్ల సదుపాయం, డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాట్లు లేక రోడ్లపై నిలిచిన నీటిలో నడవలేక, పేదల కన్నీళ్లు పెడుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వారు స్పందించి జగనన్న లేఔట్ లో మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు ఉల్లి శేషగిరిరావు, అవనిగడ్డ టౌన్ కమిటీ అధ్యక్షులు రాజనాల వీరబాబు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉయ్యూరు :** మండలంలోని ముదునూరులో పేదలకు ఇళ్ళ స్థలాలిచ్చిన లే-అవుట్ను జనసేన ఉయ్యూరు మండల అధ్యక్షుడు జరుగు ఆదినారాయణ, సీనియర్ నాయకుడు బొప్పన శివప్రసాద్, నియోజకవర్గ నాయకులు పులికామేశ్వరరావు, ఓంకార్, కాటూరరి శ్రీనివాసు తదితర నాయకుల బందం పరిశీలించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోకాలు లోతు నీరు నిలిచిన లే అవుట్లలో ఇళ్లు ఎలా కడతారని ప్రశ్నించారు. భూముల కొనుగోలులో అధికార పార్టీ ఎమ్మెల్యేలు అవినీతికి పాల్పడి ప్రజాధనం దోచుకున్నారని ఆరోపించారు.

జనసేన నేత యడ్లపల్లి అరెస్టు

ప్రజాశక్తి-పెడన : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు జగనన్న కాలనీ సందర్శనలో భాగంగా పట్టణంలో స్థానిక పల్లోటి స్కూల్ సమీపానగల జగనన్న కాలనీ సందర్శిస్తున్న నియోజకవర్గ జనసేన నాయకులు యడ్లపల్లి రామ్ సుధీర్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఉంగటూరు పోలీస్‌స్టేషన్ వద్ద రామ్ సుదీర్ను తీసుకువెళ్లి ఆ స్టేషన్లో వివరాలు నమోదు చేసుకుని విడిచిపెట్టారు.



నీట మునిగిన పొలాలను పరిశీలిస్తున్న వర్ల కుమార్ రాజా

నీట మునిగిన పొలాల పరిశీలన

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలోని వింజనంపాడు గ్రామంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు వన్నేరు కాలువలో అధికంగా నీరు చేరటంతో పక్కనే ఉన్న వరినాటు వేసిన పొలాలు నీట మునిగాయి. నీట మునిగిన పొలాలను తెలుగుదేశం పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జి వర్ల కుమార్ రాజా శనివారం పరిశీలించి మాట్లాడారు. పార్టీలకతీతంగా రైతుల కోసం ప్రొక్లైన్ లేదా నీరు బయటకు పోవడానికి ఏమైతే అవసరాలు ఉన్నాయో వాటిని పార్టీ తరపున ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నానని రైతులకు హామీ ఇచ్చారు. అనంతరం వెంట్రప్రగడ, వానపాముల, చిన్న పారుపూడి, పెదపారుపూడి, తదితర గ్రామాలలో ముంపుకు గురైన పొలాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చలసాని రమేష్ చౌదరి, కొమ్మ నారాయణస్వామి, చదలవాడ రాధాకష్ణ, కలపాల కిషోర్, దానబోయిన వెంకటనారాయణ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మొహరం



ప్రజాశక్తి-మచిలీ పట్నంఅర్బన్ : జిల్లా కేంద్రమైన మచిలీ పట్నంలో ముస్లిం సోదరులు మొహర్రం భక్తి శ్రద్ధలతో నిర్వహిం చుకున్నారు. ప్రాచీన కాలంలో మొహర్రం మొదలు పదవ తేదీ ఆషఉర రోజున చెస్ట్ బీటింగ్ నిర్వహిస్తారు. స్థానిక కోనేరు సెంటర్లో ఎంతో పవిత్రంగా భావించే చెస్ట్ బీటింగ్లో ముస్లిం యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ప్రవక్త మనవడు హజ్రత్ ఇమామ్ హుస్సేన్ తో పాటు ఇతర అమరవీరుల త్యాగ నీరతికి చెస్ట్ బీటింగ్ నిర్వహిస్తూ రక్తంతో నివాళులర్పించారు. మొహర్రం స్ఫూర్తితో బందరు ప్రజలంతా కలసి మెలసి ముందుకు సాగుదామని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర కోరారు. అనంతరం ముస్లిం సోదరులకు మజ్జిగ నిమ్మరసం పంపిణీ చేశారు. అలాగే మొహరంను పురస్కరించుకుని ఉభయ జిల్లాల వైయస్సార్సీపి యువజన అధ్యక్షులు పేర్ని కష్ణమూర్తి (కిట్టు) స్థానిక 33వ డివిజన్లో ఉన్న మెహంది పంజా వద్ద నుండి బయలు దేరి బారా ఇమామ్ పంజాకి దట్టి సమర్పించారు. అనంతరం కోనేరు సెంటర్లో నిర్వహించిన చెస్ట్ బీటింగ్ లో పాల్గొన్న ముస్లిం యువకులకు సపరి చర్యలు చేశారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** పమిడిముక్కల మండలంలోని అలినాకిపాలెం, పట్టేలంక, కపిలేశ్వరపురం, గురజాడలలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మొహర్రం సందర్భంగా ముస్లింలకు పామర్రు ఎమ్మెల్యే కైలా అనిల్ కుమార్, పామర్రు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వల్ల కుమార్ రాజా శుభాకాంక్షలు తెలిపారు.

31న శాంతి ర్యాలీ

ప్రజాశక్తి-ఘంటసాల : మణిపూర్ రాష్ట్రంలో సాగుతున్న మారణకాండకు నిరసనగా ఘంటసాల మండలం పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో మణిపూర్ కొరకు శాంతి ర్యాలీ ఈనెల 31న నిర్వహించనున్నట్లు ఫెలోషిప్ నాయ కులు కె.వినయ్ కుమార్, ఎస్.సుందర్ సింగ్, ఎన్.జాకబ్, కె.యేసు ముత్యాలు, కె.సతీష్ పాల్ తెలిపారు. ఘంటసాల ఫైయిత్ టెంపుల్ చర్చిలో శనివారం మీడియా సమావేశంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో శాంతి నెలకొల్పాలని కోరుతూ ఈ నెల 31న ఘంటసాల నుంచి ఉదయం 7గంటలకు బైక్ ర్యాలీ ప్రారంభమై చల్లపల్లి మీదుగా మచిలీపట్టణం చేరుకుంటుందన్నారు.

ఎంపికి రైల్వే కాంట్రాక్ట్ కార్మికుల వినతి

ప్రజాశక్తి-వన్‌టౌన్: తొలగించబడిన రైల్వే కాంట్రాక్ట్ కార్మికులను పనిలో తీసుకునేవిధంగా కషి చేయాలని విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని)ని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా నాయకులు, కార్మికులు శనివారం ఆయన కార్యాలయంలో కలిశారు. విజయవాడ రైల్వే స్టేషన్లో



విధుల్లో ఆపిన కాంట్రాక్ట్ కార్మికులను పద్మావతి, రక్షక్ కాంట్రాక్ట్ సంస్థలు వెంటనే విధుల్లోకి తీసుకునే విధంగా తమ వంతు కషి చేయాలని విజయవాడ ఎంపీ కేశినేని శ్రీనివాస్ (నాని)ని కోరుతూ సిఐటియు ఎన్.టి.అర్ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటేశ్వరరావు, నగర నాయకులు ఇ.వి. నారాయణ ఆధ్వర్యంలో కార్మికులు వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎం.పి కేశినేని శ్రీనివాస్ (నాని) స్పందిస్తూ కార్మికులను పనిలో తీసుకునే విధంగా అధికారులతో మాట్లాడి తనవంతు కృషి చేస్తానని తెలిపారు.

అమెరికన్ ఆంకాలజీలో ఆసిస్టెడ్ థోరాసిక్ సర్జరీ

ప్రజాశక్తి-హెల్త్‌యూనివర్శిటీ: లంగ్ అడెనోకార్సినోమా (ఊపిరితిత్తుల కేన్సర్)తో బాధపడుతున్న 46 ఏళ్ల వ్యక్తికి విజయవంతంగా చికిత్స అందించినట్లు అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్ సర్జికల్ ఆంకాలజిస్టు డాక్టర్ కళ్యాణ్ చక్రధర్ పోలవరపు తెలిపారు. నగరంలోని హాస్పటల్‌లో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడుతున్న రోగి తమ హాస్పటల్‌కు వచ్చారని, వెంటనే ఛాతీ ఎక్స్‌రే తీయగా ఎడమ ఊపిరితిత్తుల ఎగువ లోబ్ వద్ద కణితి ఉన్నట్లుగా గుర్తించినట్లు తెలిపారు. ఊపిరితిత్తుల అడెనోకార్సినోమాగా నిర్ధారణ అయ్యిందన్నారు. ఇది ఊపిరితిత్తుల కేన్సర్ అత్యంత సాధారణ రకాల్లో ఒకటిగా గుర్తించినట్లు తెలిపారు. రోగి పరిస్థితిని మెరుగుపరిచేందుకు మినిమల్లీ ఇన్వాసివ్ వీడియో అసిస్టెడ్ థొరాకోస్కోపిక్ ఆపరేషన్ నిర్వహించి విజయవంతంగా కణితిని తొలగించినట్లు తెలిపారు. ప్రస్తుతం రోగి ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో క్లిష్టతరమైన శస్త్ర చికిత్సలను నిర్వహిస్తున్నామని తెలిపారు.

సోనీ మినీ ఎల్ఇడి టివిలు విడుదల

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్: సోనీ ఇండియా తమ బ్రావియా ఎక్స్ఆర్ ఎక్స్95 మినీ ఎల్ఈడీ టివిలను మార్కెట్లోకి తీసుకువచ్చిందని వినియోగదారుల వద్ద నుండి మంచి స్పందన లభిస్తుందని సోనీ సెంటర్ మేనేజర్ రాజశేఖర్ తెలిపారు. ఎం.జి.రోడ్డులోని సోనీ షోరూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోనీ సరికొత్త సిరీస్ కింద 216 సెంటీమీటర్ల టెలివిజన్‌ను తీసుకువచ్చిందన్నారు. కాగ్నిటివ్ ప్రాసెసర్‌తో పాటుగా ఎక్స్ఆర్ బ్యాక్‌లైట్ మాస్టర్ డ్రైవ్‌ను కలిగి ఉంటుందన్నారు. ఇది అద్భుతమైన ప్రకాశం కోసం తాజా తరం మినీ ఎల్ఈడీ బాక్స్‌లైట్‌ను ఖచ్చితంగా నియంత్రిస్తుందన్నారు. ఈ నూతన సిరీస్ టీవీలు రూ.5.9 లక్షలు ఉంటుందన్నారు.

కండ్లకలకపై అవగాహన

ప్రజాశక్తి-హెల్త్ యూనివర్శిటీ: ఇటీవల కాలంలో వేగంగా వస్తున్న కంటి ఇన్ఫెక్షన్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, కంటి ఇన్ఫెక్షన్లకు గురైన వారు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రముఖ నేత్ర వైద్యులు, ఎల్‌వి ప్రసాద్ నేత్ర వైద్యశాల వైద్యులు డాక్టర్ మురళీధర్ రామప్ప అన్నారు. తాడిగడపలోని ఆసుపత్రి ఆవరణలో కండ్ల కలకపై అవగాహనా కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్లూ కాలంగా పిలువబడే వర్షాకాలంలో వైరస్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్లు వస్తాయన్నారు. ఇటీవల కాలంలో గులాబిరంగు కన్ను అని పిలవబడే కండ్ల కలక కేసులు ఎక్కువగా పెరుగుతున్నాయని తెలిపారు. కంటి తెల్లభాగాన్ని, కను రెప్పల లోపలివైపును కప్పి ఉంచే పల్చటి శ్లేష్మపొరకు ఇన్ఫెక్షన్ రావడానిన కండ్లకలక అంటారని అన్నారు. ఇన్ఫెక్షన్లకు గురైన వారు జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు కంటి సంరక్షణ కొరకు కంటి వైద్యులను సంప్రదించి తగు విధంగా చికిత్స తీసుకోవాలన్నారు.

ఇటు ప్రకృతి ప్రకోపం... అటు మానవ తప్పిదం...



నందిగామ ఐతవరం వద్ద వాహనదారుల ఇక్కట్లు (ఫైల్)

ఇటు మానవ తప్పిదం...అటు ప్రకృతి ప్రకోపం...దీంతో ఇటు జనజీవనం అస్తవ్యస్తం...అటు రైతులకు తీవ్ర నష్టం...ఇది గత పది రోజులుగా కురుస్తున్న ముసురు, భారీ వర్షాలతో ఎన్‌టిఆర్, కృష్ణాజిల్లాల్లో నెలకొన్న పరిస్థితి. తెలంగాణాతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో కురిసిన భారీ వర్షాలతో ఉమ్మడి కృష్ణాజిల్లా అతలాకుతలమైంది. వాగులు, వంకలు ఉప్పొంగి ఊళ్లపై పడ్డాయి. అనేక గ్రామాలకు అనుసంధానంగా ఉన్న వంతెనల పైనుండి వరద నీరు ప్రవహించడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. ఇప్పటికీ పలు గ్రామాలకు రాకపోకల పునరుద్ధరణ జరగలేదు. మునేరు ఉగ్రరూపం దాల్చడంతో నందిగామ మండలం ఐతవరం వద్ద విజయవాడ - హైదరాబాద్ జాతీయ రహదారిపై 36 గంటలపాటు రాకపోకలు నిలిచిపోయాయి. 15 ఏళ్ల తర్వాత మునేరు ఇంత ఉధృతంగా ప్రవహించడం ఇదే మొదటిసారి. అప్పట్లో దీని ఉధృతికి జాతీయ రహదారి అర కిలోమీటరు మేర కోతకు గురైంది. ఇప్పుడు జాతీయ రహదారిపై రెండు కిలోమీటర్లు మేర మునేరు నీరు ప్రవహించడంతో వాహనాలను ఎక్కడికక్కడ నిలిపివేయాల్సి వచ్చింది. దీంతో ప్రయాణీలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. వారికి ఆహారం, వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో ఈ రహదారి ఎత్తుపెంచి వరద కిందుగా వెళ్లేలా వంతెన నిర్మించాలని ప్రజలు ఒప్పటి నుండో డిమాండ్ చేస్తున్నారు. ఇది కార్యరూపం దాల్చకపోతే భవిష్యత్తులో ప్రమానాలు చోటుచేసుకునే అవకాశం ఉంటుంది. వాగుల ఉధృతితో కృష్ణమ్మ కూడా పరవళ్లు తొక్కింది. ప్రకాశం బ్యారేజికి అత్యధికంగా 2.60 క్యూసెక్కుల వరద నీరు రాగా, 70 గేట్లను నాలుగు అడుగుల మేర పైకెత్తి వచ్చిన నీటిని వచ్చినట్లు సముద్రంలో వదిలారు. భారీ వర్షాలకు విజయవాడ కూడా ముంపు బారిన పడింది. నగరంలో చేపట్టిన స్ట్రామ్ వాటర్ డ్రైనేజి పనులు నిలిచిపోవడంతో వర్షం నీరు సరిగా పారడంలేదు. దీంతో ప్రధాన రహదారులైన బందరు రోడ్డు, ఏలూరు, బీసెంట్ రోడ్డు కూడా చెరువులను తలపిస్తున్నాయి. పల్లపు ప్రాంతాల్లో ఇళ్లలోకి నీరు చేరింది. కస్తూరిబాయి పేటలో కొండచరియలు విరిగిపడి నాలుగు ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఓ మహిళ గాయపడింది. ఇంద్రకీలాద్రి దుర్గ ఘాట్ రోడ్డులోనూ కొండరాళ్లు జారిపడ్డాయి. ఘాట్ రోడ్డులో ప్రమాదాలు జరగకుండా గతంలో నిపుణుల కమిటీ చేసిన సూచనలు పరిగణనలోకి తీసుకోకపోతే ప్రమాదాలు పొంచి ఉంటాయనేది వాస్తవం. మెస్‌ను విస్తరించడంతోపాటు కొండపై వర్షం నీటి కాల్వ ప్రతిపాదన వంటివి అమలు చేయాలి.

వీక్షణం

ఇక ముఖ్యంగా మానవ తప్పిదం కారణంగా కృష్ణాడెల్టాలో పంట పొలాలు చెరువులను తలపించడం అందరినీ కలచివేస్తోంది. వరి నారుమళ్లు, నాట్లు వేసిన పొలాలు, వెద పద్ధతిలో సాగుచేస్తున్న పొలాలు నీట మునిగాయి. ఇందుకు అధ్వానంగా ఉన్న సాగునీటి కాల్వలు, సాగునీటి డ్రైన్ల నిర్వహణే కారణంగా చెప్పవచ్చు. ప్రతి ఏటా జరగాల్సిన వీటి నిర్వహణ పనులు అసలే ప్రారంభం కాకపోవడం రైతుల పాలిట శాపంగా మారింది. ఉమ్మడి కృష్ణాజిల్లాలో 20 మేజర్ డ్రైన్లు 250 కిలోమీటర్లు, 54 మధ్య తరహా డ్రైన్లు 540 కిలోమీటర్లు, 723 చిన్న తరహా డ్రైన్లు 1500 కిలో మీటర్ల మేర ప్రవహిస్తున్నాయి. కాల్వలు, సాగునీటి డ్రైన్ల నిర్వహణకు ప్రభుత్వం 2022-23లో రూ.50 కోట్లు విడుదల చేయగా, డ్రైనేజిలకు రూ.20 కోట్లు కేటాయించారు. 2023-24లో రూ.30 కోట్లు విడుదల చేయగా, దీనిలో డ్రైనేజీలకు రూ.12 కోట్లు ఇచ్చారు. వీటి పనులు ప్రతి ఏడా జూన్లో ప్రారంభించి మార్చి వరకు (ఫసలీ) కొనసాగాలి. కానీ గత ఏడాది డెల్టా పరిధిలో రబీసాగు చేయలేదు. దీంతో పనులు నామమాత్రంగా చేపట్టి చేతులు దులుపుకున్నారు. ఆగస్టులో టెండర్లు ఖరారు చేయగా, జనవరి 23 వరకు అసలు పనులే ప్రారంభించలేదు. కొందరు గుత్తేదారులు పనులు చేయకుండానే బిల్లులు పెట్టుకున్నారు. ఈఏడాది జూన్ 20 నాటికి టెండర్లు పిచిలినా ఎక్కడా పనులు ప్రారంభించలేదు. దీనికి కారణం అన్ని పనులు 25 శాతం కంటే తక్కువ ధరలకు గుత్తేదారులు టెండర్లు దాఖలు చేయడం. దీనికి బ్యాంక్ గ్యారెంటీలు అదనంగా ఇవ్వాలి. ఈ విషయంలో స్పష్టత లేకుండా పోయింది. ఈనేపథ్యంలో సాగునీటి కాల్వలు, డ్రైన్లలో పూడిక తీయలేదు. వాటిలో తూటుకాడ, గుర్రపుడెక్క బాగా పేరుకుపోయింది. దీంతో భారీ వర్షాలకు సాగునీటి కాల్వలు, డ్రైన్లలో నీటి పారుదల సరిగా లేక పొలాలను ముంచెత్తాయి. రైతులు నిండా మునిగారు. కృష్ణాజిల్లాలో 1.25 లక్షల ఎకరాల్లో వరి, 100 ఎకరాల్లో చెరకు, ఇతర పంటలు దెబ్బతిన్నాయి. అలాగే ఎన్‌టిఆర్ జిల్లాలో 2,620 ఎకరాల్లో పత్తి, వరి, పెసర, జొన్న తదితర పంటలు మునిగిపోయాయి. రైతులు ఎకరానికి రూ.10 వేల వరకు నష్టపోయారు. కౌలు రైతులైతే కౌలుతోపాటు పెట్టుబడినీ కోల్పోయి సాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కనీసంగా రైతులకు కనీసంగా రూ.10 వేల నష్టపరిహారమైనా ఇవ్వాలని రైతు, కౌలు రైతు సంఘాలు కోరుతున్నాయి.

- ఎం.బి.నాథన్



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు కాశీనాథ్

కూలి పెంపు కోసం పోరాటాలు

ముఠా కార్మికుల సమావేశంలో కాశీనాథ్

ప్రజాశక్తి-వన్‌టౌన్: ముఠా కార్మికులు విజయవాడ నగరంలో కూలి రేట్ల పెంపుదల కోసం పోరాటానికి సిద్ధం కావాలని సీఐటీయూ ఎన్‌టి.ఆర్ జిల్లా నాయకులు డి. కాశీనాథ్ కార్మికులకు పిలుపునిచ్చారు. శనివారం ముఠా కార్మికుల జనరల్ బాడి సమావేశం ఎం.బ్రహ్మయ్య అధ్యక్షతన కొత్తపేట మోటూరు హనుమంతరావు శ్రామిక భవన్‌లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కాశీనాథ్ పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులపై అన్ని రకాల దాడులు జరుగుతున్నాయన్నారు. అన్ని రకాల ధరలు పెరిగి ఒకవైపున శ్రామిక జనం అవస్థలు పడుతుంటే, మరోవైపున చెత్త పన్ను, కరంటు చార్జీల భారీగా పెంపు, ఆటోలపై వేలల్లో కేసులతో ప్రజల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. ఇప్పటికీ ముఠా కార్మికులకు పని భద్రత కల్పించే చట్టం లేదన్నారు. ఈ చట్టం కోసం కూడా పోరాటాన్ని చేయాలన్నారు. ముఠా ఆటోలకు అడుగడుగునా కేసులు, వేదింపులు పెరిగాయన్నారు. పని భద్రతకు ప్రమాదం ఏర్పడిందని చెప్పారు. రోజుకు 14 గంటలకు పైగా రెక్కల కష్టం చేసే ముఠా కార్మికులకు వచ్చే ఆదాయం మాత్రం రోజురోజుకు తగ్గిపోతుందన్నారు. కూలీ రేట్లు పెంచాలని కార్మిక సంఘాలు ప్రయత్నిస్తున్నా. యాజమాన్యాలు ముందుకు రాకపోవడం సరైంది కాదన్నారు. ఈ నేపథ్యంలో కూలీ రేట్లు పెంపుదలకు పోరాటమే తప్ప వేరే మార్గం లేదన్నారు. అందుకే కూలీ రేట్లు పెంచే ముఠా కార్మికుల పోరాటానికి సి.ఐ.టి.యు మద్దతుగా నిలుస్తుందన్నారు. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి ఎం.సీతారాములు, 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబాబు, నాయకులు ఇ.వి. నారాయణ, దాసు, నరసింహులు, చౌదరి, అప్పన్న, వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అటెండర్లకు రూ.18 వేలు వేతనమివ్వాలి

వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట కళ్యాణ్

ప్రజాశక్తి-విజయవాడ: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం కార్యాలయాల్లో ఏళ్ల తరబడి పని చేస్తున్న అటెండర్లకు ఇస్తున్న అతి తక్కువ వేతనాల వల్ల వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయని, వారికి కనీస వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని ఎపి వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కోట కళ్యాణ్ డిమాండ్ చేశారు. జాతీయ గ్రామీణ ఉపాధి చట్టం ఆఫీసుల్లో పని చేస్తున్న ఉమ్మడి కృష్ణాజిల్లా అటెండర్ల సమావేశం శనివారం విజయవాడలోని వ్యవసాయ కార్మిక సంఘం కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా కల్యాణ్ మాట్లాడుతూ అటెండర్లను ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. అటెండర్ల సమస్యలను పరిష్కరించాలని తమ సంఘం ఆధ్వర్యంలో గత ప్రభుత్వంలో పలుసార్లు అర్జీలు అందచేసిన సమయంలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి, వేతనాలు పెంచుతామని ఇచ్చిన హామీ అమలు చేయకుండానే ఆ ప్రభుత్వం దిగిపోవాల్సి వచ్చిందన్నారు. ఇప్పటి వైసిపి ప్రభుత్వంలో కూడా అనేక సార్లు అర్జీలు సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులకు అందజేసినా ప్రయోజనం ఉండటం లేదని విమర్శించారు. ఇప్పటికైనా ఔట్ సోర్సింగ్ ఉద్యోగులుగా గుర్తించి, నెలకు రూ.18 వేలు పెంచాలని లేకపోతే ఉద్యమించాల్సి వస్తోందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అటెండర్లు పద్మావతి, సుకన్య, రాఘవ, రామక,ష్ణ, బుజ్జి, రోజా, కుమారి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోట కళ్యాణ్